

సీమ ప్రాజెక్టుల్లో వైసీపీ తట్టెడు మట్టి తీయలేదు


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




హరీష్ రావు చేతిలోకి బీజేపీ..


సంపుటి : 03 సంచిక : 290 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 03-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## 'సీమ' అరటి రైతులను ఆదుకోండి



- రాయలసీమ ప్రాంతంలో.. ముఖ్యంగా వైఎస్సార్ కడప జిల్లాలో అరటి రైతులు తీవ్రసంక్షోభంలో ఉన్నారని, ధరలు భారీగా పతనం కావడంతో దిక్కుతోచనిస్థితిలో ఉన్నారని వైఎస్సార్‌సీపీ ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ ఆవేదన వ్యక్తం చేశారు.
- రాజ్యసభ జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మిగతా 2లో

## ఏపీలో తుపాను నష్టం

# రూ. 6,352 కోట్లు

- కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్‌తో సమావేశాలు
- మోంథా తుపాను నష్టంపై కేంద్రానికి సమగ్ర నివేదిక అందజేత
- తుపాను సహాయ, పునరావాస కార్యక్రమాలకు కేంద్ర నిధులు కోరనున్న ఏపీ

ఏపీకి విజన్ బదులు వెకేషన్ ఇచ్చారు

మాజీ సీఎం జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు

విమాన ప్రయాణాల కోసం రూ.222 కోట్లు ఖర్చు చేశారు

ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే జగన్ విలాసాలకు పోయారు

పార్లమెంటులో టీడీపీ ఎంపీలతో మంత్రుల భేటీ

- నిమ్మల ఒకప్పుడు మండలస్థాయి నేత... ఇప్పుడు మంత్రి... కారణం అదే: మంత్రి నారా లోకేశ్
- గామ, మండల స్థాయి నేతలు రాష్ట్ర నాయకులుగా ఎదగాలన్నదే టీడీపీ సిద్ధాంతమని వెల్లడి
- గత ఐదేళ్ల వైసీపీ రాక్షస పాలనను ప్రజలకు గుర్తుచేయాలన్న లోకేశ్
- మనం ఒక సైకోతో పోరాడుతున్నామనే విషయాన్ని మర్చిపోవద్దని సూచన
- ప్రజల మనసులు గెలుచుకుని, ప్రభుత్వ పథకాలను వివరించాలని పిలుపు
- పార్టీయే అత్యున్నతం, నేతలంతా ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం

గ్రామ, మండల స్థాయి అధ్యక్షులు భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి నేతలుగా, మంత్రులుగా ఎదగాలన్నదే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని, మిగతా 2లో

"మనం ఒక సైకోతో పోరాడుతున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. గతంలో ఒక్క అనంతపురం జిల్లాలోనే 67 మంది టీడీపీ కార్యకర్తలను దారుణంగా హత్య చేశారు.



## పరిశ్రమల సృష్టికర్త చంద్రబాబు..




- అర్హులకు పక్కాగృహాలు మంజూరు చేస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమల సృష్టికర్త అని బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమల సృష్టికర్త అని బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. రొద్దం మండలంలోని సానిపల్లిలో వృద్ధులు, మిగతా 2లో

## ఈ నెల 4,5 తేదీలలో ఇండియాలో పర్యటించనున్న పుతిన్

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఖరారు అయింది.

ఈ నెల 4,5 తేదీలలో పుతిన్ ఇండియాలో పర్యటించనున్నారు.



రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఖరారు అయింది. మిగతా 2లో

## అందుకే మోదీ మాటను ప్రపంచ నేతలు వింటున్నారు

- భారత్ బలం పెరగడం వల్లే మోదీ మాటను శ్రద్ధగా వింటున్నారన్న భగవత్
- ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కీలక వ్యాఖ్యలు
- సమాజాన్ని ఏకం చేసే పనిలో ఆలస్యంపై ఆత్మపరిశీలన అవసరమని వ్యాఖ్య



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడినప్పుడు ప్రపంచ దేశాల నేతలు ఎంతో శ్రద్ధగా వింటున్నారని, దీనికి కారణం అంతర్జాతీయ వేదికపై భారత్ బలం, సత్తా ప్రదర్శితం కావడమేనని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. భారత్‌కు దక్కాల్సిన మిగతా 2లో

## ట్రంప్ ఎనర్జీ లెవల్స్ ఏమాత్రం తగ్గలేదా?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై పుకార్లు షికార్లు చేయడం సాధారణంగా మారిపోయింది.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై పుకార్లు షికార్లు చేయడం సాధారణంగా మారిపోయింది. ఆయన మునుపటిలా లేరని.. ఎనర్జీ లెవల్ దారుణంగా పడిపోయిందని.. బహుశా వయోభారమే అందుకు కారణమై మిగతా 2లో

## ఇది ప్రజా పాలన కాదు నిరంకుశ పాలన



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో ఆరు గ్యారంటీల అమలుపై ఎక్కడ ప్రశ్నిస్తారో అని బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక పాలనకు పరాకాష్ట అని ఆ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు.
- రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమ హక్కుల సాధన కోసం, ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ప్రశ్నిస్తే జీర్ణించుకోలేక పోతున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో ఆరు గ్యారంటీల అమలుపై ఎక్కడ ప్రశ్నిస్తారో అని బీఆర్ఎస్ నాయకులను మిగతా 2లో

## మహాత్మా గాంధీని హత్య చేసిన

# పార్టీ బీజేపీ

- గాంధీ కుటుంబం ఈ దేశం కోసం అనేక త్యాగాలు చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- మోతీలాల్ నెహ్రూ కుటుంబం ఆగర్భ శ్రీమంతుల కుటుంబం అని వ్యాఖ్యానించారు
- ఆ రోజుల్లోనే వేలాది కోట్ల రూపాయలను దేశస్వాతంత్ర పోరాటం కోసం ఖర్చు చేశారన్నారు.
- మిగిలిపోయిన కొన్ని ఆస్తులను కూడా ఇందిరా గాంధీ దేశం కోసం అంకితం చేశారని చెప్పారు.
- చివరికి దేశం కోసం ప్రాణత్యాగం కూడా చేశారని అన్నారు.
- .మహాత్మాగాంధీ 30 సంవత్సరాలు స్వతంత్ర్యం కోసం కొట్లాడారని అన్నారు. కానీ స్వతంత్ర్యం వచ్చిన తరవాత బీజేపీకి చెందిన వారసులు మహాత్మాగాంధీని దారుణంగా హత్య చేశారని వ్యాఖ్యానించారు.
- సొంత డబ్బులతో గాంధీ కుటుంబం నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రారంభించారని అన్నారు
- స్వాతంత్ర్యం సమయంలో దేశం నలుమూలల్లో జరుగుతున్న పోరాటాలను ఆ పత్రికలో ప్రచురించారని చెప్పారు.
- దేశ స్వాతంత్ర్యంలో నేషనల్ హెరాల్డ్ పత్రికది ప్రముఖపాత్ర పోశించిందన్నారు.
- టీపీపీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగింది.
- దీనికి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సచిన్ సావంత్, మంత్రులు, కొత్తగా ఎన్నికైన పార్టీ జిల్లా అధ్యక్షులు, పూర్వ అధ్యక్షులు హాజరయ్యారు.

కోటిమంది ఆడపడచులకు సారె : సీఎం రేవంత్

నెహ్రూ పది సంవత్సరాలు జైలు జీవితం గడిపారు

ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చైనా ఇస్తాం

మోతీలాల్ నెహ్రూ కుటుంబం ఆగర్భ శ్రీమంతుల కుటుంబం



సొంత డబ్బులతో గాంధీ కుటుంబం నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రారంభించారని అన్నారు. స్వాతంత్ర్యం సమయంలో దేశం నలుమూలల్లో జరుగుతున్న పోరాటాలను ఆ పత్రికలో ప్రచురించారని చెప్పారు. దేశ స్వాతంత్ర్యంలో నేషనల్ హెరాల్డ్ పత్రికది ప్రముఖపాత్ర పోశించిందన్నారు.

గాంధీ కుటుంబం ఈ దేశం కోసం అనేక త్యాగాలు చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మోతీలాల్ నెహ్రూ కుటుంబం ఆగర్భ శ్రీమంతుల కుటుంబం అని వ్యాఖ్యానించారు.ఆ రోజుల్లోనే వేలాది కోట్ల రూపాయలను దేశస్వాతంత్ర పోరాటం కోసం ఖర్చు చేశారన్నారు. మిగిలిపోయిన కొన్ని ఆస్తులను కూడా మిగతా 2లో

## భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీ



- హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్‌ని అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం
- హిల్ట్ పాలసీలో వేల కోట్ల రూపాయల కుంభకోణం ఉందని బీజేపీ ఆరోపణ
- హిల్ట్ పాలసీ పేరుతో అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్-హెచ్ఐఎల్‌టీ) పాలసీపై తెలంగాణ బీజేపీ గవర్నర్‌కు ఫిర్యాదు చేసింది. హిల్ట్ పాలసీ పేరుతో వేల కోట్ల రూపాయల భూకుంభకోణం జరుగుతోందని ఆరోపించింది. మిగతా 2లో

## గత ఐదేళ్లలో సాగునీటి రంగాన్ని జగన్ ప్రభుత్వం ధ్వంసం చేసింది

నాడు విధ్వంసం.. నేడు ప్రగతి పథం

- 2027 జులై నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యమన్న మంత్రి
- ఏడాదిలో హంద్రీనీవా పనులు పూర్తి చేసి రాయలసీమకు నీరందిస్తామన్న నిమ్మల
- కృష్ణా జలాల వివాదానికి జగన్ అసమర్థతే ప్రధాన కారణమని మండిపాటు



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర సాగునీటి రంగం పూర్తిగా ధ్వంసమైందని, సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దానిని తిరిగి ప్రగతి పథంలోకి తెస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మిగతా 2లో

## 'మోదీ.. పాత కేసులతో వేధించే ప్రయత్నం



- కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు.
- నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై ఖర్గే పలు విమర్శలు చేశారు.

ఢిల్లీ: కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ హెరాల్డ్ మిగతా 2లో

## హలో ఇండియా.. ఓసారి ఏపీ వైపు చూడండి

అరటే కాదు... ఉల్లి నుంచి టమాట వరకు ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు

- ఇదీ ఏపీలో రైతుల దుస్థితి... అగ్గిపెట్టె కంటే చౌక... ఒక బిస్కెట్ కంటే చౌక
- రూ.లక్షల పెట్టుబడితో నెలల పాటు కష్టపడిన రైతులకు దక్కిన ప్రతిఫలం ఇంతే
- విపత్తుల సమయంలో ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ హామీని తుంగలో తొక్కారు



రాష్ట్ర రైతులు పండించిన అరటి పండ్ల ధర కిలో కేవలం 50 పైసలు మాత్రమే పలుకుతుండడం, ఉల్లిపాయల నుంచి టమాట వరకు ఏ పంటకూ గిట్టుబాటు ధర దక్కక అన్నదాతలు అవస్థ పడుతుండడాన్ని మిగతా 2లో

అఖండ భూమి
బుధవారం 03-12-2025

## కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్ ను ఖండించిన

- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు



**కొత్తగూడెం, డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** సీయం రేవంత్ రెడ్డి గూడెం పర్యటన నేపథ్యంలో ఆరు గ్యారంటీల అమలు కోసం ఎక్కడ ప్రశ్నిస్తారో అని బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు పరాకాష్ట రేవంత్ రెడ్డిని,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమ హక్కుల సాధన కోసం,ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ప్రశ్నిస్తే జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రశ్నించిన వారిపై కక్ష తో అక్రమ కేసులు పెట్టి లోపల వేస్తాం అన్న తీరుగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుంది.ఇది ప్రజాపాలన కాదు నిర్బంధపు నిరంకుశ పాలన ప్రజలు అన్ని గమనిస్తున్నారు.కాంగ్రెస్ సాగిస్తున్న ఈ నిర్బంధపు రాక్షస పాలనకు అంతం పలికే రోజు వస్తుంది.గృహ నిర్భంధం చేసిన, అరెస్టు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను బేషరతుగా తక్షణమే విడుదల చేయాలి అని వనమా డిమాండ్ చేసారు.

## శబరిమల అయ్యప్ప క్షేత్రానికి 15 రోజుల్లో రూ.92 కోట్లు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ డిసెంబర్ 2 (అఖండ భూమి న్యూస్):** కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రానికి ఈ ఏడాది మండల-మకరవిలక్కు సీజన్లో తొలి 15 రోజుల్లో రూ.92 కోట్లు ఆదాయం వచ్చినట్లు ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) వెల్లడించింది. గతేడాది ఇదే సమయానికి వచ్చిన రూ.69 కోట్లతో పోలిస్తే ఆదాయం 33.33 శాతం పెరిగింది. అత్యధికంగా అయ్యప్ప ప్రసాదం విక్రయాల ద్వారా రూ.47 కోట్లు సమకూరాయి. హుండీ ఆదాయం 18.18 శాతం పెరిగింది. నవంబరు 30 వరకు సుమారు 13లక్షల మంది భక్తులు అయ్యప్ప స్వామిను దర్శించుకున్నట్లు టీడీబీ తెలిపింది.

## పాత అన్నసముద్రం విద్యుత్ ప్రమాద బాధితులకు కూటమి ప్రభుత్వం అండ

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎరిక్షన్ బాబు 40000/- రూపాయలు ఆర్థిక సాయం



**యర్రగొండపాలెం డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం పాత అన్న సముద్రం గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన పచ్చిగొర్ల విజయ్, వీర్నాపాటి దేవయ్య కుటుంబాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూదూరి ఎరిక్షన్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ధైర్యం తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మృతి చెందిన వారి కుటుంబాలతో ఫోన్ లో మాట్లాడి మృతి చెందిన వారి ఇరువురికి త్వరలోనే 5 లక్షల చొప్పున అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గాయపడిన పచ్చిగొర్ల పిచ్చయ్య, యోహాన్, దావీదు లను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఎరిక్షన్ బాబు వారికి సోంత నిధులతో 40000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, త్రిపురాంతకం తహసిల్దార్ , త్రిపురాంతకం మండల అధ్యక్షులు మేకల వల రాజు మరియు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కుటుంబం



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** తిరుమల శ్రీవారినిరాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, కోటనందూరు మండలం యూత్ కమిటీల పరిశీలకులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. వీఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ టీటీడీ బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ బోర్డు సభ్యులుగా తిరుమలలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని ముఖ్యంగా వైకుంఠం నుండి భక్తులకు దర్శనం కల్పించడం, నాణ్యమైన నిత్యవసర వస్తువులతో అన్నదానం, ప్రసాదం తయారీ వంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు జగ్గంపేట నియోజకవర్గ ప్రజలందరి పైన ఉండాలని కోరుకున్నానని అన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధితులకు కూటమి ప్రభుత్వం అండ

బాధిత కుటుంబాలను పరామర్శించిన యర్రగొండపాలెం టిడిపి ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**త్రిపురాంతకం డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం కొత్త అన్న సముద్రం గ్రామంలో నిన్న ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన పచ్చిగొర్ల విజయ్, వీర్నాపాటి దేవయ్య కుటుంబాలను మంగళవారం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూదూరి ఎరిక్షన్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ధైర్యం తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మృతి చెందిన వారి కుటుంబాలతో ఫోన్ లో మాట్లాడి మృతి చెందిన వారి ఇరువురికి త్వరలోనే 5 లక్షల చొప్పున అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గాయపడిన పచ్చిగొర్ల పిచ్చయ్య, యోహాన్, దావీదు లను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఎరిక్షన్ బాబు వారికి సొంత నిధులతో రు 40000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, త్రిపురాంతకం తహసిల్దార్, త్రిపురాంతకం మండల అధ్యక్షులు మేకల వల రాజు మరియు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు

## పంట కాలువలో పూడికతీత పనులు



**ఆలమూరు డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** వేలాది ఎకరాలకు సాగునీరు అందించే మండలంలోని ఆలమూరు నుండి వెదురుమూడి వరకు ఉన్న పంటకాలువ పూడికతీత పనులు చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మొదలుపెట్టారు. ఈ పంట కాలువ ద్వారా ఆలమూరు,చింతలూరు, పెదపళ్ళ, సంధిపూడి, అంగర తదితర గ్రామాలకు సంబంధించిన వేలాది ఎకరాలకు సాగునీరు చేరుకుంటుందని శ్రీనివాస్ తెలియజేశారు. ఈ మేరకు పలువురు రైతులు ఆయనను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి... కిషోర్ నాయక్

- అవినీతి లేని పరిపాలన అందిస్తా





**సారపాక, డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** తాను ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని,డబ్బు సంపాదించేందుకునేందుకు కాదని సారపాక సర్పంచ్ పోటీ చేస్తున్న కాంగ్రెస్,టిడిపి మిత్రపక్షాల కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిషోర్ నాయక్ అన్నారు.సారపాక పారిశ్రామిక ప్రాంతం భిన్న ప్రాంతాలవారు కర్ణాటక తమిళనాడు,మధ్యప్రదేశ్, ఒడిస్సా, కేరళ ఇలా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ నివసిస్తున్న భిన్నత్వంలో ఏకత్వమైన వలస వాదులు నివసించే ఈ ప్రాంతం ఆసియా ఖండంలోని అతిపెద్ద ఐటిసి ఉన్న గతంలో చేసిన అవినీతిపరుల వల్ల అభివృద్ధి జరగలేదని ఇంకా ఈ ప్రాంతంలో నీటి కోసం డ్రైనేజీల కోసం వీధిలైట్ల కోసం కనీసం చనిపోతే పాతి పెట్టడానికి ఆరడుగుల స్థలము కూడా లేక అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే పాయం మనసు చలించి పోయినది అందుకే సారపాక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి గెలిచిన కొన్ని రోజుల్లోనే 10 కోట్లుతో రోడ్లు డ్రైనేజీలు సమస్య మంచినీటి సమస్యల పరిష్కరించారని ఒక్క మట్టి రోడ్డు కూడా లేకోకుండా చేస్తున్నారని ఇందులో భాగంగా ఆయన శిష్యుడుగా పొంగులేటి శీనన్న అభిమానిగా నన్ను సారపాక సర్పంచిగా చేసి ఆసియా ఖండంలోనే అభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్చాలని పాయం వెంకటేశ్వర్లు ఆశపడుతున్నారని,సారపాక యువత సరైన ఉపాధి అవకాశాలు లేక మత్తు పదార్థాలు,గంజాయి రవాణా చెడు వ్యసనాలు అదుపుతప్పిన శాంతి భద్రతలను తాను గాడిలో పెట్టేందుకు మీ ముందుకు వస్తున్న సారపాక సర్పంచ్ కాంగ్రెస్,టిడిపి,మిత్రపక్షల పార్టీలు బలపరిచిన కిషోర్ నాయక్ అనే నన్ను గెలిపించి సారపాక అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాను..

## మునగాకు వినియోగం ద్వారా 300 రోగాలకు దూరంగా ఉండవచ్చు

మునగాకు అద్భుతమైన సంజీవిని....



ఆలేరు డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్): మునక్కాయలు నిత్యం మనం తినే ఆహారమే. అయితే మునక్కాయలే కాకుండా మునగ ఆకులను అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఇటీవల జరిగిన అనేక పరిశోధనలలో వెల్లడైంది. అసలు 4, 5 వేల సంవత్సరాల నుండే మన పూర్వీకులు మునగాకును మందుల తయారీలో వినియోగిస్తున్నారు అంటే ఆ ఆకు గొప్పతనం మనందరికీ తెలుస్తోంది. ఆయుర్వేదంలో 300కు పైగా వ్యాధులను నయం చేయడానికి ఈ మునగాకును ఉపయోగిస్తారంట. అందుకే దీన్ని సాంప్రదాయకమైన ముందుగాను మన పూర్వీకులు చెబుతుంటారు. మునగాకు లో ఉన్న అద్భుతమైన ఔషధ గుణాలను తెలుసుకుందాం. మునగాకులలో విటమిన్స్, ఎమినో యాసిడ్స్, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. క్యారెట్లు తింటే మాత్రమే వచ్చే విటమిన్ ఏమి మునగాకు వినియోగించడం ద్వారా అధికంగా 10 రెట్లు పొందవచ్చు. కళ్ల వ్యాధులకు సంబంధించిన ఔషధాలలోనూ మునగాకును వాడుతారు. పాలను నుండి లభించే కాల్షియం కన్నా 17 రెట్లు అధికంగా మనకు మునగాకు నుండి వస్తుంది. పెరుగునుండి పొందే ప్రోటీన్లకు ఎనిమిదిరెట్లు అధికంగా మనం మునగాకును వినియోగించి పొందవచ్చు. అరటిపండ్ల నుండి పొందే పొటాషియం కంటే 15 రెట్లు అధికంగా ఎండిన మునగాకు నుండి మనం పొందవచ్చు. మహిళలు రోజుకు ఏడు గ్రాముల మునగాకు పొడిని మూడు నెలల పాటు క్రమం తప్పకుండా తీసుకుంటే 13.5% బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుతాయని పరిశోధనల్లో తేలింది. ఐదు రకాల క్యాన్సర్లకు అద్భుతమైన ఔషధం మన మునగాకు. లంగ్, లివర్, ఒవేరియన్, మెలనోమా వంటి క్యాన్సర్లను నిరోధించే సత్తా మునగాకుకు ఉందని తాజా పరిశోధనలలో స్పష్టం అయ్యింది. యాంటీ ట్యూమర్ గాను మునగాకు మనకు దోహదపడుతుంది. మునగాకు లో ఉండే క్లోరోజోనిక్ యాసిడ్ ద్వారా బ్లడ్ లో షుగర్ లెవల్స్ ను క్రమబద్ధీకరిస్తుంది. మునగాకులో ఏ, సి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. మనం డబ్బులు ఇచ్చి కొనే ఆకుకూరలలోను మునగాకు స్థాయిలో ఈ విటమిన్లు దొరకవు. అలాగే కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ కూడా మునగాకులో మనకు పుష్కలంగా దొరుకుతాయి. 100 గ్రాముల మునగాకు లో ఉండే పోషక పదార్థాలను మనం తెలుసుకుందాం. నీరు 75.9%, పిండి పదార్థాలు 13.4 గ్రాములు, ఫ్యాట్స్ 17 గ్రాములు, మాంసకుత్తులు 6.7 గ్రాములు, కాల్షియం 440 గ్రాములు, ఫాస్ఫరస్ 70 మిల్లి గ్రాములు, ఐరన్ 7 మిల్లి గ్రాములు, సి విటమిన్ 200 మిల్లి గ్రాములు, ఖనిజ లవణాలు 2.3%, పీచు పదార్థాలు 0.9 మిల్లీగ్రాములు, ఎనర్జీ 97 కేలరీల ఔషధ విలువలు అద్భుతంగా మనకు దొరుకుతాయి. ప్రారంభ దశలో ఉన్న కీళ్ల నొప్పులకు మునగాకు దివ్య ఔషధంగా పనిచేస్తుంది. మునగాకును నూరి కట్టు కడితే ప్రారంభ దశలో ఉన్న కీళ్ల నొప్పులు తగ్గిపోతాయి. మునగాకు నూరి లేపనంగా రాయడం, కట్టు కట్టడం ద్వారా చర్మ రోగాలు, వ్రణాలు నివారణ అవుతాయి. మునగాకు రసాన్ని సేవించడం ద్వారా దృష్టి మంద్యం, చీకటి తొలగిపోతుంది. మునగ ఆకులలో హామినో ఆమ్లాలు ఉంటాయి, అందువలన మాంసకృతుల లోపాల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చు. గర్భిణీలకు, బాలింతలకు మునగాకు రసం అమృతంతో సమానం. మునగాకు రసాన్ని దోసకాయ రసంతో కలిపి ప్రతిరోజు సేవిస్తే గుండె, కాలయం, మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు క్రమంగా తగ్గిపోతాయి. మునగరసం రక్తహీనతను నివారిస్తుంది. మునగాకుతో మరికొన్ని ప్రయోగాలు సైతం ఉన్నాయి. మునగాకుల రసాన్ని పాలలో కలిపి పిల్లలకు అందిస్తే వారి ఎముకలు బలంగా తయారు అవుతాయి. గర్భిణీలు, బాలింతలకు ఇస్తే వారికి అవసరమైన కాల్షియం, ఐరన్, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. తల్లులతోపాటు, పాలు తాగే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారు. పాలిచ్చే తల్లులకు మునగాకును కూరగా వండి పెడితే పాలు సమృద్ధిగా లభిస్తాయి. గుప్పెడు మునగాకులను 100 మిల్లీమీటర్ల నీటిలో వేసి ఐదు నిమిషాలు ఆ నీటిని కాచి చల్లారనివ్వాలి, ఆ నీటిలో కొంచెం ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం కలిపి తాగితే అస్తమా, టీబి, దగ్గు త్వరగా తగ్గుతుంది. మునగాకు రసం ఒక చెంచాడు తీసుకొని దానిలో గ్లాసు కొబ్బరి నీళ్లు కలిపి, కాస్తంత తేనె కలిపి ఇస్తే విరోచనాలు తగ్గిపోతాయి. మునగాకు రసానికి నిమ్మరసం కలిపి ముఖానికి రాస్తే మొటిమలు, నల్ల మచ్చలు తగ్గుతాయి. ముఖ్యంగా కాలుష్యం లోపాన్ని ఎదుర్కొనే మహిళలకు మునగాకును వరప్రదాయని అలాంటివారు విధివిగా మునగాకును ఏదో ఒక రూపముగాకును వినియోగించడం ద్వారా వారిలో కాల్షియం పెరుగుతుంది. ఇన్ని మంచి లక్షణాలు ఉన్న మునగాకును నిర్లక్ష్యం చేయడం మనకు తగునా. మన ఆరోగ్యం కోసం మనం నిత్యం సహజ సిద్ధంగా లభించే మునగాకును వినియోగించి, మెరుగైన జీవన ప్రమాణాలను పెంపొందించుకునేందుకు కృషి చేద్దాం....

## ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులకు 26వేల రూపాయల కనీస వేతనం చెల్లించేందుకు, గుత్తేదారులకు టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయాలి....

ఏఐటీయూసీ డిమాండ్...




**భువనగిరి డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో కాలం చెల్లిన పాత ఏజెన్సీల టెండర్లను రద్దుచేసి, శానిటేషన్, సెక్యూరిటీ గార్డు కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించే విధంగా నూతన సెంటర్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు నూతన టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసి కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో జిల్లా హాస్పిటల్ ముందు ఆందోళన నిర్వహించిన అనంతరం, హాస్పిటల్ సూపరిండెంట్ పాండు నాయక్కు కార్మికులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీస్ మేనేజ్మెంట్ సర్వీసెస్ (ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్) ద్వారా పారిశుద్యం, భద్రత, సంరక్షణ నిర్వహణ కోసం మూడు సంవత్సరాల కాలవ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా టెండర్ నోటిఫికేషన్తో ఏజెన్సీ ఎంపిక చేసే విధానం కొనసాగుతుందని గుర్తు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఏజెన్సీలను 2022లోనే ఎంపిక చేశారని చెప్పారు. ఆ టెండర్ల కాలపరిమితి ముగిసి 4 నాలుగు నెలలు గడుస్తున్నాయని తెలిపారు. నూతన టెండర్ల ప్రక్రియను ప్రారంభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. గత ప్రభుత్వం అప్పటి టెండర్ ముసాయిదాలో కార్మికులకు నష్టదాయకమైన అనేక అంశాలను జోడించడంతో ఏజెన్సీ కాంట్రాక్టర్లకు దోచుకునే వెసులుబాటు కలిగిందని ఆరోపించారు. ప్రస్తుత టెండర్ విద్యుత్ విధానాలలో కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించి, జాతీయ, పండుగ సెలవులను పొందుపరుస్తూ నూతన టెండర్ పాలసీని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, మెడికల్ కాంట్రాక్టు కార్మికులు గుండు వాని, నీలం నరసింహ, సోమ నరసయ్య, పట్టుపల్లి లావణ్య, శారద, లలిత, సులోచన, భారతమ్మ, హేమలత, విజయలక్ష్మి, సురేఖ, శేఖర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు....

## అన్నదాతాసుఖీభవ.అన్నదానం లోని పరమార్థం..!





కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** పూర్వం ఒక ఊరిలో చాలా మంది కోటీశ్వరులుండేవారు. వారికి ఎన్ని కోట్లు ధనముంటే అన్ని జెండాలను వారి మేడల పై ఎగురవేస్తుండేవారు.అటువంటి ఊళ్లో ఒకనాడు ఒక సాధుపుంగవుడు ప్రవేశించాడు. ఆయన ఆ జెండాల గురించి తెలుసుకొని అన్నింటిలోకి ఎక్కువ జెండాలున్నఇంటిలోనికి ప్రవేశించాడు. ఆ ఇంటియజ మాని అరుగుమీదే కూర్చుని ఈ సన్యాసినిచూశాడు."ఓహో ఏదో ఒక వంక పెట్టి నా దగ్గర డబ్బులు కాజేయడానికి కాబో లు వచ్చాడు ఈదొంగసన్యాసి" అని తలచి, "స్వామి! ఈ ఇం టి యజమాని వూళ్లో లేడు. మీరింక వెళ్లవచ్చును"అన్నాడు. సన్యాసితో. ఆయనకు వెంటనే విషయం తెలిసిపోయింది. అలాగా! పాపం నేనాయనకు ఒక గొప్ప ఉపకారం చేద్దామని వచ్చానే! ప్రాప్తం లేదన్నమాట!' అంటూవెనుదిరిగాడు.అపుడతను పరుగున వెళ్లి సన్యాసి తో 'స్వామి! నేనే ఈ ఇంటి యజమానిని. నన్ను క్షమిం చండి. లోపలికి వచ్చి నన్ను అనుగ్రహించండి' అని ప్రార్థిం చాడు. లోపలికి తీసుకొని వెళ్లాక ఆ సన్యాసి అతనికి ధర్మసూక్ష్మాలు తెలియజేయడం ప్రారంభించాడు. చాలాసేపు విన్నాక యజమాని 'స్వామి! నాసమయం చాలా విలువైనది. నేనిలా వ్యర్థ ప్రసంగాలు వింటూ కూర్చుంటే నాకు కొన్ని లక్షలు నష్టం వస్తుంది. త్వరగా మీరు చేద్దామనుకున్న ఉపకారం ఏమిటో అనుగ్రహించండి' అని తొందర పెట్టాడు. అపుడా సన్యాసి యజమానితో ఇలా అన్నాడు. 'నీ ఆయుర్దాయం ఇక ఆరు సంవత్సరాలే ఉంది' 'ఇదేనా ఆ గొప్ప ఉపకారం?' అన్నాడు. ధనికుడు అసహనంగా.సన్యాసి అతనికొక సూది ఇచ్చి 'ఇది చాలా మహిమగల సూది. దీనిని నీ దగ్గర భద్రంగా దాచి, నువ్వు చనిపోయిన తర్వాత జాగ్రత్తగానాకుచేర్చు!' అన్నాడు. ధనికునికి కోపం తారాస్థాయి నంటింది. 'నీకు మతి చలించిందా?నేనుచచ్చా క ఆ సూదిని నాతో తీసుకొని పోతానా? నీకెలా అందజేస్తాను' అని అరిచాడు.ఆ సాధుపుం గవుడు శాంతంగా 'నాయనా! మరణించాక ఈ సూదినే తీసు కొని పోలేనివాడివి ఈ లక్షలు, కోట్లు తీసుకొని పోగలవా?' అని ప్రశ్నించాడు.ఆ వాక్యం ధనికుణ్ణి ఆలోచింపజేసింది. తద్వారా ధనికునికి జ్ఞానోద యమైంది. ఆసన్యాసి కాళ్లపై బడి 'స్వామీ! ఇప్పటి వరకూ అజ్ఞానంలో పడి కొట్టుకుంటూ ఎంత జీవితాన్నివృధాచేసాను! ఇప్పటి నుండి దానధర్మాలు చేసి కొంత పుణ్యాన్నైనా సం పాదిస్తాను'అన్నాడు.ధనికుడు ఆమరునాడు చాటింపు వేయించాడు. బంగారు నాణాలు పంచుతానని, అవసరమైన వారంతావచ్చితీసికొనండొహొఅని.ఇంకేం? బోలెడంతమంది వచ్చి లైను కట్టారు. ధనికుడు గుమ్మం వద్ద తన గుమాస్తా నొకడిని కూర్చోబెట్టాడు. 'నాణాలు పట్టికెళ్లినవారు ఏమంటున్నారో వ్రాయి' అని అతడికి చెప్పాడు. ఆరోజు ఉదయం నుండి సాయంకాలం దాకా ధనికుడు వచ్చిన వారం దరికీ ఇరవయ్యేసి బంగారు నాణాలు పంచాడు.సాయంకాలం గుమస్తాను పిలిచి ప్రజల అభిప్రాయాలు ఏమని వ్రాసా వో చదవమన్నాడు.గుమాస్తా చదవడం ప్రారంభించాడు.

**1వ వాడు:'ఇంకో 20 నాణా/లిస్తే వీడిసొమ్మేం పోయింది? పిసినారి పీనుగ,2వ వాడు 'ఇంకో పదినాణాలు వేస్తే గానీ ఈ పూటకి తాగడానికి సరిప డా మద్యంరాదు. ఆ పదీ కూ డా ఇవ్వచ్చు కదా.'3వవాడు:**
'అయ్యో! దీనికి మరో ఎనభై నాణాలు కలిపి ఇవ్వకూడదూ? నా కూతురికి ఓ నగ కొందును కదా?' అంతట ధనికుడు చెవు లు మూసుకున్నాడు. 'చాలు చాలు చదవకు.అని సాధు పుంగవుని వద్దకుపరుగెత్తాడు. 'స్వామీ, నేను ఈవిధంగా దాన మిస్తే అందరూ ఏదో ఒక రకం గా అసంతృప్తే వ్యక్తపరచారు. ఎవరైనా సంతృప్తి పడితే నాకు పుణ్యం వస్తుంది కానీ అసం తృప్తి చెందితే నాకు పుణ్యం ఎలా వస్తుంది.అంటూ వాపో యాడు.సాధువతనిని ఓదార్చి 'బాధపడకు నాయనా! ఈసారి షడ్రసోపేతంగా వండించి అందరికీ మంచి భోజనాలు పెట్టించు' అని బోధించాడు. ధనికుడు తన ఇంట్లో భోజ నానికి రమ్మని మళ్లీ ఊరంతా చాటింపు వేయించాడు.మళ్లీ తన గుమాస్తా ప్రజల అభి ప్రాయాలను వ్రాయమన్నాడు. మరునాడు రకరకాల పిండి వంటలతో ఊరందరికీ కమ్మని భోజనం పెట్టాడు. ఆ సాయం త్రం తిరిగి గుమాస్తాను పిల్చి ప్రజాభిప్రాయాలుచదవమన్నాడు.1వ వాడు:'అన్నదాతా సుఖీభవ!'2వ వాడు:'ఇంత కమ్మని భోజనం చేసి ఎన్నాళ్ల యింది? బాబుగారు చల్లగా ఉండాలి.'3వ వాడు: "అమ్మ య్య! ఆకలి చల్లారింది.అయ్య గారు ఆరి బిడ్డలు, అందర్నీ దేవుడు చల్లగా చూడాలి."దాదా పు అందరూఇటువంటిఅభిప్రా యాలేవ్యక్తపరచారు.ధనికుడు వింటూ ఆనందంతో పొంగిపోయాడు.కోట్లు సంపాదించి నపుడు అతడికి లభించని సంతృప్తి ఈనాడు లభించింది. అన్నదాన మహిమ ఎంతటిదో అతడు గుర్తించాడు. ఆరోజు నుండినిత్యంఅన్నదానంచేస్తూ అనేక అన్నదాన సత్రాలు కట్టించి, పేదవారి క్షుద్బాధను తీరుస్తూ అతడు తరించాడు.

# వేలంలో దక్కించుకున్న సర్పంచ్ పదవి....

## గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ 50 లక్షలు,

## ఉప సర్పంచ్ 10 లక్షలకు అంగీకారం....

**యాదగిరిగుట్ట డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మైలార్ గూడెం గ్రామ సర్పంచు పదవి కోసం గ్రామ పెద్దలు సోమవారం నాడు నిర్వహించిన వేలంపాటలో సర్పంచ్ పదవికి 50 లక్షలు, ఉప సర్పంచ్ పదవికి పది లక్షలు పలికింది. వివరాలలోకి వెళ్తే గ్రామానికి చెందిన మా రెడ్డి కొండల్ రెడ్డి బిఆర్ఎస్ మద్దతుతో బరిలోకి దిగగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాదూరి కృష్ణ లు నామినేషన్ దాఖలు చేశారు. గ్రామానికి చెందిన పలువురు పెద్ద మనుషులు రంగంలోకి దిగి ఎన్నికలు జరిపి, ఖర్చు చేసే బదులు ఆ డబ్బులను గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు పెడితే బాగుంటుందని ఇరువురు అభ్యర్థులకు సూచించారు. ఈ విషయమై పలుసార్లు జరిగిన చర్చల అనంతరం నామినేషన్ దాఖలు చేసిన ఇరువురు అభ్యర్థులు అంగీకారానికి వచ్చినట్లుగా తెరిచింది. సర్పంచ్ అయ్యే వ్యక్తి గ్రామ అభివృద్ధి కోసం 50 లక్షలు, ఉప సర్పంచ్ గా ఎన్నిక అయ్యే వ్యక్తి 10 లక్షల రూపాయలు ఇచ్చేందుకు గ్రామ పెద్దల సమక్షంలో అంగీకారం కుదిరింది. సర్పంచ్ పదవి కోసం మా రెడ్డి కొండల్ రెడ్డి 50 లక్షలు, ఉప సర్పంచ్ పదవి కోసం 10 లక్షలు ఇచ్చేందుకు గ్రామ పెద్దల సమక్షంలో అంగీకారం కుదిరింది. గ్రామంలో 8 వార్డులు ఉండగా 2, 7, 8 వార్డులలో ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలు అయ్యాయి. 4, 5 వార్డులకు రెండేసి చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. ఈ రెండు వార్డులలో ఒక్కొక్కరు నామినేషన్ ఉపసంహరించుకోవడానికి గ్రామ పెద్దల సమక్షంలో అంగీకరించారు. 1, 3, 6 వాటిల్లో రెండేసి చొప్పున నామినేషన్ దాఖలు కాగా మంగళవారం ఆయా వార్డుల నుండి ఒక్కో నామినేషన్ ఉపసంహరించుకునేలా చర్చలు జరుగుతున్నాయని విశ్వాసనీయ సమాచారం. ఈ పరిణామంలో సర్పంచ్ సహా 8 వార్డులు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ విషయం ఎన్నికల అధికారుల దృష్టికి రావడంతో వెంటనే జిల్లా అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయమై విచారణ చేయాలని డిఎల్పిఓ శ్రీకాంత్ రెడ్డి కి ఆదేశాలు జారీ చేశారు. విచారణ అనంతరం ఆయన నివేదిక ఆధారంగా, ఏకగ్రీవం అవుతుందా, కోటి జరుగుతుందా అనే విషయం తెలియనుంది....

# ఎమ్మెల్యే నిబంధనల మేరకే మద్యం షాపుల నిర్వహణ




**చౌటుప్పల్ డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలోని మద్యం దుకాణాల నిర్వహణపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల మేరకు మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు గ్రామాల చివర మద్యం షాపులను నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే విక్రయాలను మొదలుపెట్టారు. సాయంత్రం 6 గంటల వరకు పర్మిట్ రూములోకి అనుమతించడం గమనార్హం. మద్యం షాపులకు నూతనంగా టెండర్లు వేసే సందర్భంలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం షాపులు తగ్గించుకునే యజమానులకు బెల్టు షాపులు నిర్వహించొద్దని, సింధుకేటు అవ్వకూడదని, ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూములకు అనుమతించొద్దని పలు సూచనలను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేశారు. వీలైతే స్థానికంగా ఉన్న వ్యక్తులే మద్యం టెండర్లు వేసి దక్కించుకునేలా ప్రోత్సహించారు. మద్యం టెండర్ల ఎంపిక సందర్భంలో కొన్ని మద్యం షాపులు స్థానికులు, మరికొందరు స్థానికేతర్లు దక్కించుకున్నారు. మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపులు దక్కించుకున్న యజమానులతో హైదరాబాదులోని తన నివాసంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మద్యం షాపులను మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత మాత్రమే తెరవాలని నిర్వాహకులకు సూచించారు. సాయంత్రం 6 గంటలనుండి పర్మిట్ రూములకి అనుమతి ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో బెల్టు షాపులకు మద్యం విక్రయించొద్దని ఆదేశించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించిన అంశాలకు లోబడి మద్యం షాపులు నిర్వహిస్తామని నిర్వాహకులు హామీ ఇచ్చారు. మద్యం షాపులు తప్పించుకున్న యజమానులు సోమవారం నుండి నియోజకవర్గ వ్యాప్తంగా నూతన మద్యం షాపులను ప్రారంభించారు. మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు లో ఊరి బయట మద్యం దుకాణాలను ప్రారంభించి, ధ్యానం ఒంటిగంట నుండి విక్రయాలు ప్రారంభించడం గమనార్హం. అధిక తాగుడు వద్దు, ఆరోగ్యమే ముద్దు అన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంకల్పానికి మద్దతుగా మద్యం షాపుల నిర్వాహకులు మద్దతు తెలుపడం శుభ పరిణామం. ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం దొరకడం వలన ఎంతో మంది యువకులు మద్యానికి బానిసై తమ విలువైన జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్న తీరును చూసి, విచ్చలవిడిగా మద్యం సేవించి, గ్రామాలలో అకారణంగా ఘర్షలకు కావిస్తున్న సంఘటనలకు చలించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాపులను నిర్మించారు. బెల్ట్ షాపులను నిర్మూలించిన గ్రామాలకు మాత్రమే అభివృద్ధి నిధులు కేటాయించారు. ఈ పరిణామంతో గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడి, మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టింది. నూతనంగా మద్యం టెండర్ల ప్రక్రియ మొదలవగానే టెండర్ల ప్రక్రియలోనే మునుగోడులో మద్యం దుకాణాల నిర్వహణ, మద్యం నియంత్రణపై సూచనలతో కూడిన హోర్డింగులను ఏర్పాటు చేయించారు. మునుగోడు లో మద్యం దుకాణాలు నిర్వహించుకునే వాళ్ళు తాము సూచించిన పద్ధతిలోనే నిర్వహించాలని బహిరంగంగా ప్రకటించారు. ప్రజలను ఆరోగ్యంగా, ఆర్థికంగా చిన్నభిన్నం చేస్తున్న మద్యం అధిక తాగుడుకు కళ్లెం వేయడానికి ఈ మధ్య నియంత్రించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మద్యం షాపుల యజమానులతో పాటు అందిస్తూ, మద్యం షాపులను నిర్వహించడానికి ముందుకు వచ్చారు. మద్యం షాపుల నిర్వహణ, నియంత్రణ విషయంలో రాజగోపాల్ రెడ్డి సంకల్పానికి మద్యం షాపుల యాజమానులు అందిస్తున్న తోడ్పాటు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీ అంశంగా మారింది....

# కామారెడ్డిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలో కామారెడ్డి యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మంగళవారం నిరసన తెలిపారు. నల్గొండ జిల్లా లోని తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెంగ్రామంలో సర్పంచ్ కి సంబంధించిన రిజర్వేషన్ జనరల్ కి కేటాయించడం జరిగింది, ఆ జనరల్ స్థానానికి బీసీ బిడ్డ యాదవ సామాజిక వర్గానికి చెందిన మామిడి యాదయ్య యాదవ్ భార్య అయిన మామిడి లక్ష్మి ఒక మహిళ సర్పంచ్ నామినేషన్ వేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారనీ ,అగ్రవర్ణ నాయకులైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు ఏకగ్రీవం చేసుకోవడానికి బీసీ అభ్యర్థిని నానా రకాలుగా భయపెట్టే ప్రయత్నం చేశారనీ అన్నారు. ఆ అభ్యర్థి ఒప్పుకోకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో నామినేషన్ వేయడానికి బీసీ మహిళా అభ్యర్థి వెళ్లే క్రమంలో కారు కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థి భర్తను కిడ్నాపు చేసి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి చిత్రహింసలు చేశారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బూతులు తిడుతూ మధ్యంలో మూత్రం పోసి గోరాతి గోరంగా తాగించి అవమానించారనీ , మానసికంగా శారీరకంగా చిత్రహింసలు గురి చేశారనీ,నామినేషన్ వేయవద్దని అనేక రకాలుగా అడ్డుకున్నారు అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎలక్షన్లో పాల్గొనే హక్కు ప్రతి భారతీయుడికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ఆ హక్కును కాలరాయడానికి ఎవరికీ అధికారం లేదు అని అన్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్ గాని స్థానిక ఎలక్షన్ ఆఫీసర్ దాడి చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కామారెడ్డి యాదవ సంఘం డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని , యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కామారెడ్డి యాదవ సంఘం తరపున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్, మడుగుల భూమేష్ యాదవ్, కన్నబోయిన వెంకట్ యాదవ్, కన్నబోయిన మురళి యాదవ్ కంబాల రాజు, కంబాల భాను యాదవ్, కంబాల ప్రభాకర్, ఉడుతల బాలన్న యాదవ్, ఉడతల శ్రీనివాస్ యాదవ్, మడుగుల నవీన్ యాదవ్, అర్కల రాజు యాదవ్, అర్కల రాజేష్ యాదవ్, కంబాల ప్రభాకర్ యాదవ్, కుంబాల ప్రకాష్ యాదవ్ ,నరేష్ యాదవ్ , కుంభాల రమేష్ యాదవ్, యాదవ సంఘం, రాజేష్ యాదవ్ ,సంజు యాదవ్ ,వంశీ యాదవ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం...!!!

గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు

నిరుపేదల కండ్లల్లో ఆనందం చూడడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

గాంధీజీ ఫౌండేషన్ వారి 24వ నెల సరుకుల పంపిణీ

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

డాక్టర్ కోడి శ్రీనివాసులు

ˌరెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం





**చండూరు మండలం డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర నరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రా ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర నరుకులు పంపిణీ" కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 24వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. వీళ్ళందరికీ రెండు సంవత్సరములు నిత్యావసర నరుకులు ఇస్తామని గతంలో చెప్పిన ప్రకారంగా ఈరోజుతో రెండు సంవత్సరములు పూర్తయినది కానీ, ఈ 30 మంది నిరుపేదలు ఇంకా కొంతకాలం మాకు త్యవసర నరుకులు ఇవ్వాలని డాక్టర్ కోడి శ్రీనివాసులకు కోరగా మరో ఆరు నెలలు ఈ సరుకుల పంపిణీ మీకు అందజేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర నరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర నరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే నరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, పాలకూరి కిరణ్, ఆనంద్, నజీర్, వెంకటేశ్వర్లు, యాలాద్రి, కోటేష్, బోడ యాదయ్య, వెంకన్న, బోడ సాయిరామ్, ప్రేమ్ కుమార్, ఋషిపాక యాదగిరి, ఆంజనేయులు, లింగస్వామి, చంద్రశేఖర్, గిరి, నాగరాజు, విజయ్,బోడ గోపి తదితరులు పాల్గొన్నారు..

# కూల్చి వేతలు నిలిపి వెయ్యాలని సబ్ కలెక్టర్ కు వినతి



**బెల్లంపల్లి డిసెంబర్ 02(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా,బెల్లంపల్లి పట్టణంలో గత నెల రోజులపై నుంచి మున్సిపల్ అధికారులు బాలాజీ సినిమా టాకీస్ నుంచి కన్నాల బస్తీ బ్రిడ్జి వరకు, అలాగే పాత బస్టాండ్ నుంచి శిశు మందిర్ వరకు,మార్కెట్ నుంచి కాలేజ్ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు పేరుతో దుకాణాలను,ఇండ్లను కూల్చి వెయ్యడం కోసం మార్కింగ్ లు పెట్టడం, ప్రజలను,అటు వ్యాపారులను భయాందోళనలకు గురి చెయ్యడం జరుగుతుంది.ప్రస్తుతం బాలాజీ థియేటర్ నుంచి మార్కెట్ బ్రిడ్జి వరకు,పోలీస్ బలగాలతో జెసిపిలను తీసుకువచ్చి బలవంతంగా షాపులను కూల్చి వెయ్యడం జరిగింది.దినివలన చిరు వ్యాపారులైన దుకాణాదారులు,చికెన్, చేపల,కూరగాయల కిరాణా దుకాణాలు బార్ బార్ షాపులు,టిఫిన్,టీ, హోటల్,తోపుడు బండ్లవారు,పువ్వుల అమ్ముకునేవారు,చెప్పులు కుట్టేవారు తమ జీవనోపాధి కోల్పోయి వేలాది మంది దిక్కులేని వారిగా నిరాశ్రులైపోయరు.నెల రోజులు గడిచిపోయిన కనీసం బాధితులను ఆదుకునె చర్యలను మున్సిపల్ అధికారులు తీసుకోలేదు.2013 భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా అధికారులు దౌర్జన్యంగా కూల్చివేతలు చేసారు.మార్కింగ్ లు పెట్టారు. భయాందోళనలకు గురి చేస్తున్నారు. లక్షకు పైగా జనాభా ఉన్నప్పుడు రాని ఇబ్బంది.నేడు 55 వేల జనాభాకు తగ్గినప్పుడు ఎం వస్తుంది.ఇదే విధంగా గతంలో పలు మార్లు రోడ్డు వెడల్పు పేరుతో కూల్చివేతలు,తొలగింపులు జరగడంతో ప్రజలు,వ్యాపారులు తమ బ్రతుకు దెరువును కోల్పోయి,రొడ్డుపాలు కావడం జరిగింది.నేడు మరో సారి కూల్చివేతలు జరుగుతున్నాయి.దీనివల్ల ఇక్కడ భవిష్యత్తు లేదనే ఆలోచనతో ప్రజలు ఇతర ప్రాంతాలకు బ్రతుకు దెరువు కోసం వలసలు వెళ్లి పోయే ప్రమాదం ఉన్నదన్నారు.కూల్చివేతలు, తొలగింపులు నిలుపుదల చేయించి, ప్రజలను,వ్యాపారులను నిరాశ్రయులను చెయ్యకుండా బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి కావాల్సిన ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని కోరుతున్నాము. తక్షణే కూల్చివేతలు,బెదిరింపులు నిలిపివెయ్యాలి.పట్టణ మాస్టర్ ప్లాన్ బహిర్గతం చెయ్యాలి.అభివృద్ధి కోసం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చెయ్యాలి.నష్టపోయిన బాధితులకు భూసేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తు,పునరావాసం కల్పించాలి.కూల్చివేతలు, తొలగింపులు కాకుండా అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టాలి. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ రోడ్డు వెడల్పు బాధితుల పోరాట కమిటీ నాయకులు ఎండీ.గౌస్,ఎం.సురేష్,పెద్ది రాము,డీ.రమేష్,డీ.శ్రావణ్, ఎం.శంకర్,జె.హన్మన్,గుంపుల శంకర్,గోదావరి లక్ష్మి,ఎస్కే.జరీనా,అన సూరాజ్,%ూ%.రమేష్,ఈ.సంతోష్,ఎస్ కుమార్,సీహెచ్.రామకృష్ణ,ఎస్.రాజన్న తదితరులు పాల్గొన్నారు...

# సినీ జీవితాన్ని వదిలి, ప్రజా ప్రతినిధిగా ప్రజల సమస్యలపై దృష్టి సారించాలి....

## ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు భువనగిరి ఎంపీ చామల సూచన....



**ఆలేరు డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తాను ఒక రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రిని అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఇది ప్రజాక్షేత్రమని, సినిమా కాదు అని స్పష్టం చేశారు. రెండున్నర గంటల సినిమాకు స్క్రిప్ట్ చదివి పోవడానికి, ఇది ప్రజా ప్రతినిధిగా ప్రజల జీవితాల అభివృద్ధి కోసం కృషి చేసే ఉపముఖ్యమంత్రి పదవిలో ఉన్న విషయాన్ని గుర్తుంచుకొని ముందుకు సాగాలని సూచించారు. పవన్ కళ్యాణ్ గెలిచిన అనంతరం కోనసీమకు దిష్టి తగిలిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సమస్యలపై మాట్లాడడం మంచిదని చెప్పారు. తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించరని హెచ్చరించారు....

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**ఆలేరు డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన చిన్నం లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, నాయకులు మోర్తాల మోహన్ రెడ్డి, బాల్దే రాములు, ఎగ్గిడి అబ్బులు, కాసుల భాస్కర్, జెట్ట సిద్ధులు, మొరిగాడి రాము, మోతే తిరుపతి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు....


# దేవేందర్ రెడ్డి మరణం కార్మిక ఉద్యమాలకు తీరని లోటు

## న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి...




**బీబీనగర్ డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీపీ నగర్ మండలంలోని అన్నం పట్ల గ్రామ మాజీ సర్పంచ్, సిఐటియు మండల కన్వీనర్ కందాడి దేవేందర్ రెడ్డి మరణం ప్రజా, కార్మిక ఉద్యమాలకు తీరని లోటు అని అఖిలభారత లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు దేవేందర్ రెడ్డి మరణ వార్త విన్న ఆయన నాయకులతో కలిసి, దేవేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తూనే, మండలంలోని కార్మిక వర్గానికి పెద్దదిక్కుగా నిలిచి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే వారిని గుర్తు చేశారు. దేవేందర్ రెడ్డి మరణం మండలంలో కార్మిక వర్గానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బోల్లపల్లి కుమార్, బొడ్డు కిషన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బురు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు...

# పుతిన్ భారత్ పర్యటన.. రష్యా నుంచే ఆహారం, నీళ్లు, చివరకు టాయిలెట్..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్ లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటన పుతిన్ పర్యటన సందరఅభంగా నాలుగంచెల భద్రతా వ్యవస్థతో ఏర్పాట్లు పుతిన్ తాగే నీరు, తినే ఆహారం మాత్రమే కాదు.. ఆయన ఉపయోగించే టాయిలెట్ కూడా రష్యా నుంచే ప్రత్యేకంగా తీసుకొస్తున్నట్లు సమాచారం పుతిన్ భారత పర్యటనను పర్యవేక్షిస్తున్న ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్.

# ప్రతి మహిళా, ప్రతి ఆడపిల్ల కుంగ్ ఫు , కరాటే పై ఆసక్తి పెంపొందించుకోవాలి

## ఆడపిల్లలకు కుంగ్ ఫు , కరాటే తోనే భద్రత





**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** మాజీ సైనికుడు బ్లాక్ బెల్ట్ గ్రహీత భూషణ్ పటేల్ నేటి సమాజంలో ఆయా రంగాలలో మహిళలూ ఉన్నత రంగాలలో రాణిస్తూ దేశాన్ని ఏలే స్థాయికి చేరుకున్నారు. కానీ నేటి సమాజంలో కొందరు మహిళలూ ఇప్పటికి తమను తాము రక్షించుకోలేని పరిస్థితి ఏర్పడిందని అలాంటి సమస్యకు చెక్ పెట్టేందుకు కుంగ్ ఫు , కరాటే వంటి యుద్ధ కళలు ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ ద్వారా తమను తాము రక్షించుకునే నైపుణ్యాన్ని అందిస్తాయని అన్నారు మాజీ సైనికుడు బ్లాక్ బెల్ట్ గ్రహీత భూషణ్ పటేల్. విపత్కర పరిస్థితులలో ధైర్యంగా వ్యవహరించి, తమను తాము రక్షించుకోవడంలో యుద్ధ విద్యాలు కీలకంగా ఉపయోగపడతాయని ఈ కళలు శిక్షణ తీసుకోవడం ద్వారా మానసికంగా కూడా బలపడతారని ఒత్తిడిని తగ్గించుకోవడం, ఏకాగ్రతను పెంపొందించుకోవడం మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం,ఆడపిల్లల వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో వారి స్థాయిని పెంచడానికి కూడా దోహద పడతాయని అన్నారు. ప్రతి తల్లితండ్రులు తమ తమ ఆడపిల్లలను కుంగ్ ఫు నేర్పించి వారిని శక్తివంతులుగా తయారయ్యేలా చూడాలని షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో ఎంతోమంది ఈ కళను నేర్చుకొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఎన్నో పథకాలు సాధించారు. కావున మీరు కూడ నేర్చుకొని ఆత్మవిశ్వాసం తో దృడంగా ఉండాలని కోరారు.

# సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వండి మీ మడకం సతీష్



**ములకలపల్లి, డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** భూమి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం, తిమ్మంపేట సర్పంచ్ అభ్యర్థిగా మడకం సతీష్ ఇండిపెండెంట్ గా నామినేషన్ వేయటం జరిగింది.ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా.గ్రామంలో రహదారులు డ్రైనేజీలు మంచినీటి, స్మశాన వాటిక, ఆట స్తలం సమస్య ఇతర అన్ని సమస్యలు పరిష్కారానికి నేను శ్రీకారం చూడతాను అని తెలిపారు.నేను చిన్నప్పుడు నుంచి కష్టపడి అన్ని కష్టాలు అనుభవించి ఈ స్థాయిలోకి మీ ముందుకు వచ్చానన్నారు. ప్రభుత్వాలు మారినా అభివృద్ధికి నోచుకొని గ్రామాలు,గ్రామ అభివృద్ధికి నేనెప్పుడూ సిద్ధంగానే ఉంటానని,గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో సూచనలతో అభివృద్ధికి అందరం కలిసి పని చేద్దాం తప్పనిసరిగా గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి నా సహాయ శక్తుల కృషి చేస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నాను.యువతీ యువకులు, పెద్దలు, మహిళలు అందరూ కూడా మీ అమూల్యమైన ఓటును తప్పనిసరిగా ఈసారి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.

## శాంతిఖని గనిలో దిగి గని ఉత్పత్తు లు నిలిచిన కారణాలను అడిగి తెల్సుకున్న ఏఐటీయూసి నాయకులు




**బెల్లంపల్లి డిసెంబర్ 02 అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా మంగళవారం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్ నాయకత్వంలో శాంతిఖని గనిలో గత 25 రోజుల నుండి బొగ్గు ప్రొడక్షన్ నిలిచిపోయిన సందర్భంగా దాని యొక్క కారణాలను అలాగే మైన్ యొక్క సేఫ్టీ,ప్రొడక్షన్ ఎలా ఉందని తెలుసుకోవడం కోసం శాంతిఖని గనిలో మైన్ లోపలికి ఇన్స్పెక్షన్ చేయడం కోసం గనిలోపలికి దిగడం జరిగింది.బొగ్గు ప్రొడక్షన్ త్వరితగతిన ప్రారంభించాలని బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,కార్మికులకుఅలాగే అధికారులకు, పలు సూచనలు చేయడం జరిగింది.ఈ మైన్ నీ సందర్శించిన వారిలో శాంతిఖని గని ఫిట్ సెక్రెటరీ దాసరి తిరుపతి గౌడ్, బెల్లంపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బియ్యాల వెంకటస్వామి,కాశీపేట-2 పిట్ సెక్రటరీ శ్రీనివాస్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మంతెన రమేష్,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ పొట్ల రాయలింగు,మైన్స్ కమిటీ సభ్యుడు దాడి రమేష్,అండర్ గ్రౌండ్ ఇన్స్పెక్షన్ లో దిగడం జరిగింది...

## మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా : నియామక పత్రం..!!!

**హైదరాబాద్ (గాంధీభవన్) డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు(డీసీసీ)ప్రెసిడెంట్గా నియమితులైన శ్రీ పున్న కైలాస్ నేత టిపిసిసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న పున్న కైలాష్ నేత... ఈ సందర్భంగా టిపిసిసి చీఫ్ మాట్లాడుతూ హార్దిక శు భాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దైదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు...

## బైరాం నగర్ సర్పంచ్ గా వెంకటేశ్వరరాజు ఏకగ్రీవ ఎన్నిక




**ఆలేరు డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని బైరాం నగర్ గ్రామ సర్పంచ్గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంపరాజు వెంకటేశ్వరరాజు మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ ప్రజలందరూ కలిసి ఆయనను ఏకగ్రీవంగా అనుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, రాజా మాజీ ఎంపీపీ గంగ మల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజయేందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలతో కలిసి వెంకటేశ్వర రాజు ను శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నంద మల్లేష్, ఇమ్రాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు....

## గ్రామం నుండి సర్పంచ్ పదవికి ఒకటే నామినేషన్ వేయాలి

-రాజ్యాంగానికి వ్యతిరేకంగా వెల్మల్ విడిసి తీర్మానం..

-వేరే ఎవరైనా నామినేషన్ వేస్తే ఎవరు బలపరచవద్దు..

-బలపరిచిన వారి కుటుంబానికి గ్రామస్తులు ఎలాంటి సహాయం చేయవద్దు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం నందిపేట్ మండలంలోని వెల్మల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ కు ఒక్కరే పోటీ చేయాలని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తీర్మానించారని గ్రామస్తుడు, మాజీ వార్డ్ సభ్యుడు భోగ రాము ఆరోపించారు. ఏ ఎన్నికల్లో అయినా ప్రజలు సమర్థవంతుడైన, తెలివిపరుడైన, అభివృద్ధి చేసేవారికి ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నుకోవాలని రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన దానికి, ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా గ్రామ విడిసి సభ్యులు కఠిన నిబంధన విధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ పదవికి ఓపెన్ జనరల్ రిజర్వేషన్ రావడంతో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయాలనుకుంటే గ్రామ విడిసి సభ్యులు గ్రామం నుండి ఒక్కరే నామినేషన్ వేయాలని నిబంధన పెట్టడమేంటని భోగ రాము ప్రశ్నిస్తున్నారు. ఒకరికి మించి ఎవరైనా నామినేషన్ వేస్తే వారికి ఎవరు బలపరచవద్దని, ఒకవేళ ఎవరైనా బలపరిస్తే వారి కుటుంబానికి గ్రామస్తులు ఎలాంటి సహాయ సహకారాలు చేయవద్దని వి డి సి సభ్యులు హుకుం జారీ చేశారన్నారు. గ్రామంలో విడిసి ఆగడాలు మితిమీరుతున్నాయి అన్నారు. విడిసి నిబంధన పై తాసిల్దార్, ఎంపీడీవో, నందిపేట్ సబ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ స్పందించి నిబంధనల ప్రకారం సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చేసి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## బి ఎస్ పి అభ్యర్థిగా నరేష్ నామినేషన్....





**రామన్నపేట డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి బిఎస్పీ అభ్యర్థిగా బిఎస్పీ మండల అధ్యక్షులు నకిరకంటి నరేష్ మంగళవారం నాడు ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ముందుగా ఆయన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకొని, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ, జిల్లా అధ్యక్షులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన సామాన్యుని ఆయుధం ఓటు హక్కు అని, ఆ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గుణి రాజు, నాయకులు పావురాల నరసింహ్ యాదవ్, గార మారయ్య, నోముల రాజు, తదితరులు పాల్గొన్నారు....

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన 2006 విద్యార్థులు



**ఆలేరు డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన 2006 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ తోటి విద్యార్థులు అయ్యప్ప మాల ధరించడంతో మంగళవారం నాడు బిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు దడిగే అనిల్ స్వామి, గుర్రాల వెంకటేష్ స్వామి, జూకంటి కృష్ణ స్వామి, దొంతుల అశోక్ స్వామి, స్నేహితులు ఎలుగల నరేష్, వస్పర్ సాగర్, సంపత్ కుమార్, కుందెన చైతన్య, కర్రె అజయ్, మహేశ్వరం పాండు, పర్రె రమేష్, తదితరులు పాల్గొన్నారు....

## టీపీసీసీ కార్యనిర్వాహక సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్




**ఆలేరు డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇటీవల నియమితులైన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు మంగళవారం నాడు హైదరాబాదులోని గాంధీభవన్లో జరిగిన టిపిసిసి కార్యవర్గ సమావేశంలో పార్టీ అధిష్టానం నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో నుతంగా నియమకమైన డీసీసీ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నటరాజన్ మీనాక్షి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు, కష్టపడి పని చేసి ఫలితం ఆశించకుండా ఉంటేనే తగిన గుర్తింపు వస్తుందని నూతనంగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. అణగారిన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పాటుపడుతున్నారని తెలిపారు....

# నకిలీ నోట్ల ముఠా సభ్యులపై పిడి యాక్ట్

- ఇద్దరి కీలక నిందితులపై పిడి యాక్ట్ అమలు

- పిడి యాక్ట్ కింద ఏడాది పాటు బెయిల్ లేకుండా జైల్లోనే నిర్బంధ ఉత్తర్వులు

- తరచూ నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ కఠినంగా అమలు

- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో నకిలీ నోట్ల తయారీ%-%చలామణి ముఠాను కట్టడి చేయడానికి జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ఈ చర్యల భాగంగా, కీలక నిందితులపై పిడి యాక్ట్ అమలు చేస్తూ, అంతర్రాష్ట్ర ముఠాలోని మరో ఇద్దరు కీలక సభ్యులపై నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వైన్స్ షాపులో రెండు నకిలీ ?500 నోట్లు వినియోగించిన కేసు సి ఆర్. నంబర్.551/2025 యు/ఎస్ 179, 318(4) బి ఎన్ ఎస్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభమై, జిల్లా పోలీసులు తెలంగాణతో పాటు పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 11 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఇప్పటికే లఖన్ కుమార్ దుబే (మధ్యప్రదేశ్), సత్యదేవ్ యాదవ్ (ఉత్తర్ ప్రదేశ్), సౌరవ్ దే (పశ్చిమ బెంగాల్) అనే ముగ్గురిపై పిడి యాక్ట్ అమలు చేయబడింది. ఇదే కేసులో మరో ఇద్దరు నిందితులు దివాకర్ చౌదరి, బ్రిజేష్ కుమార్ గుప్తా , హరి నారాయణ భగత్, సంజయ్ , పశ్చిమ బెంగాల్ పై నిందితులు ప్రస్తుతం నిజామాబాద్ సెంట్రల్ జైల్లో నిర్బంధంలో ఉన్నారు. జిల్లా కలెక్టర్, కామారెడ్డి జారీ చేసిన పిడి యాక్ట్ ఉత్తర్వులను మంగళవారం 01.12.2025న ఇద్దరికి కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ నరహరి మరియు హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు అధికారులు అధికారికంగా అందజేశారు. నకిలీ కరెన్సీ చలామణి ద్వారా ప్రజల్లో భయం, ఆర్థిక అస్థిరత సృష్టించే వారిని అరికట్టడంలో పిడి యాక్ట్ కీలకమైన చట్టం. ఈ ఉత్తర్వుల ప్రకారం నిందితులు ఒక సంవత్సరం వరకు బెయిల్ లేకుండా జైల్లోనే నిర్బంధంలో ఉండనున్నారు. నకిలీ కరెన్సీ నేరాలను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీసులు ఉక్కుపాదంతో వ్యవహరిస్తున్నారని, ఇటువంటి తీవ్రమైన ఆర్థిక నేరాలపై ఎటువంటి సడలింపు ఉండదని అధికారులు స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, "నకిలీ నోట్ల ముఠాలు అమాయక ప్రజలను మోసం చేయడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయగలవు. ఇలాంటి నేరగాళ్లపై కామారెడ్డి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటూనే ఉంటారు. నేరాలకు దూరంగా ఉండి బాధ్యతాయుత పౌరులుగా జీవించడం ప్రతి ఒక్కరి ధర్మం" అని తెలిపారు.

# హనుమపురం సర్పంచ్ గా లక్ష్మిని గెలిపించి, గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలి




తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు....



**భువనగిరి డిసెంబర్ 2. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని హనుమపురం గ్రామ సర్పంచ్ గా సిపిఎం పార్టీ బలపరిచిన దయ్యాల లక్ష్మికి గ్రామ ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ కోరారు. మంగళవారం నాడు గ్రామ ప్రజల మద్దతుతో, సర్పంచ్ అభ్యర్థిగా దయ్యాల లక్ష్మి, వార్డు సభ్యులుగా ఎర్రబోయిన జ్ఞానేశ్వర్, బండి మంజుల, మోత్కూర్ జహంగీర్, మూడుగుల మహేష్, గుంజ రమేష్, మోటె ఎల్లయ్య, కుసుమ భాగ్య, ఎర్రబోయిన లక్ష్మి, తుమ్మేటి కొండలు లు ఎన్నికల అధికారులకు నామినేషన్లను సమర్పించారు. ముందుగా గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరసింహ మాట్లాడుతూ దయ్యాల లక్ష్మి గ్రామ ఎంపీటీసీగా గతంలో పనిచేసే గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ఉత్తమ ఎంపీటీసీ సభ్యురాలుగా సైతం ఎంపికైన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. గ్రామంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, రైతులు, వృత్తిదారులు, అసంఘటిత కార్మికులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న పోరాటాలలో దయ్యాల లక్ష్మి ముందుండి పనిచేస్తుందని అన్నారు. గ్రామం అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే గ్రామం పై సమగ్రమైన అవగాహన కలిగిన ప్రజా నాయకురాలు దయ్యాల లక్ష్మిని భారీ మెజార్టీతో సర్పంచ్గా గెలిపించి, గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే వార్డు సభ్యులను సైతం గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నరసింహ, సర్పంచ్ అభ్యర్థి దయ్యాల లక్ష్మి, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న ఎర్రబోయిన రమేష్, రాగల రాజేశ్వర్, గోదారి బాల్రెడ్డి, శివరాత్రి దుర్గయ్య, రాగాల సత్తమ్మ, కోట అంజమ్మ, ఎర్రబోయిన రాజు, కంచికట్ల లక్ష్మయ్య, గాదే రమేష్, కుసుమ అంజయ్య, కసరబోయిన వెంకటయ్య, బండారి బాల నరసింహ, ముసుగులో బంగారి, తదితరులు పాల్గొన్నారు...

# బైరి నరేష్ అరెస్ట్ అప్రజాస్వామికం



**జి.మాడుగుల, డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** మూఢనమ్మకాల నిర్మూలన సంఘం స్థాపించి ప్రజలను చైతన్య పరుస్తున్న డా. బైరి నరేష్. అరెస్ట్ అప్రజాస్వామికం అని ఆ సంఘం మండల అధ్యక్షుడు మఠం శ్రీహరి అన్నారు. నవంబర్ 30 ఆదివారం రోజున జోగులాంబ గద్వాల జిల్లాలో ఒక పెళ్లి కార్యక్రమంలో పాల్గొనడం కోసం వెళితే గద్వాల్ జిల్లా పోలీసులు ఆయన్ని అక్రమంగా అరెస్టు చేసారు. పెళ్లి కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుకున్నారు, కలవడం కోసం వచ్చిన వారిని కలవకుండా చేసారు. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా, సరైన కారణాలు చూపించకుండా బలవంతంగా పోలీసు వాహనంలో ఎక్కించి రోజంతా పోలీస్ వాహనం లోనే తిప్పారు. జిల్లాలో ఎటువంటి కార్యక్రమాలలో పాల్గొన కూడదు అని నిర్బంధించారు. వివిధ రంగాల్లో అనుభవం గల విద్యావంతులను, సామాజిక కార్యకర్తలను, వివిధ ప్రజా సంఘాలను గద్వాల్ జిల్లాకు రాకుండా అడ్డుకోవడం అభివృద్ధిని అడ్డుకోవడం అవుతుంది. ప్రజలను చైతన్యం చేసేవారికి రక్షణ కల్పించడం మానేసి అరెస్ట్ చేయడం సరైంది కాదనిఆయన అన్నారు. ముందు రోజు రాత్రి గద్వాల్ టౌన్ చేరుకున్న డా. బైరి నరేష్ హౌసింగ్ బోర్డు కాలనీలో తన స్నేహితుడి కరుణాకర్ టీచర్ ఇంట్లో ఉన్నారు. అది తెలుసుకున్న పోలీసులు తెల్లవారు జామున 5:00 గంటలకే ఆ ఇంట్లోకి వెళ్ళి ఇంట్లో ఆడవారు ఉన్నపుడు లేడీ కానిస్టేబుల్ లేకుండా ఇంట్లోకి ప్రవేశించడం, ఆ ఇంటి వారిని ఎందుకు మీ ఇంట్లో డా. బైరి నరేష్ కి షెల్టర్ ఇచ్చారు అని బెదిరించడం, నిద్రిస్తున్న బైరి నరేష్ ను బలవంతంగా నిద్ర లేపడం, ఎటువంటి కారణాలు చూపించకుండా, నోటీసులు ఇవ్వకుండా, ఎక్కడికి తీసుకు పోతున్నారో చెప్పకుండా బలవంతంగా అరెస్టు చేసి పోలీసు వాహనంలో ఎక్కించుకొని తీసుకుపోయారు అని అన్నారు. డా. బైరి నరేష్ ను కలవడానికి వచ్చిన వారిని కలవ నీయలేదు. పెళ్ళి జరిగే ప్రదేశానికి వెళ్ళనీయ లేదు. పోలీస్ స్టేషన్ కు తీసుకు పోకుండా మధ్యాహ్నం రెండు గంటల వరకు వాహనంలోనే తిప్పారు. అతని కుటుంబానికి అరెస్ట్ కు సంబంధించిన ఎటువంటి సమాచారం ఇవ్వలేదని. బైరి నరేష్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ తో అందరికీ సమాచారం తెలిసిందని అన్నారు.దానితో పోలీసులపై వచ్చిన ఒత్తిడితో మధ్యాహ్నం తర్వాత హైదరాబాద్ పరిసరాల్లో రోడ్డు పై వదిలేసారని ఆయన అన్నారు. అతను నేరస్తుడు కాదు, ఎటువంటి నిరసన కార్యక్రమం కోసం రాలేదు, ప్రజలను చైతన్యపరిచే సామాజిక ఉద్యమకారుడు. ఒక పెళ్ళి కోసం వస్తే తన్ని అరెస్ట్ చేయడం చాలా దుర్మార్గం. మూఢనమ్మకాల నిర్మూలన కోసం పని చేస్తున్న డాక్టర్ బైరి నరేష్ పనికి సహకరించ వలసిన పోలీసులు అడ్డుకున్నారనీ అన్నారు ప్రజల హక్కులు కాపాడవలసిన పోలీసులే చట్ట విరుద్ధంగా ప్రవర్తించారనీ ఆరోపించారు. పోలీసుల ఈ చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి. ఇది ఇలాగే వదిలేస్తే రేపు ఏ ఒక్కరూ ప్రజల్లోకి వెళ్ళరని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి పోలీసు చర్యలు సరైంది కాదనీ ఆయన విమర్శించారు.

# ఆదివాసి భూముల కబ్జాపై ఉక్కుపాదం మోపాలి నాన్ ట్రైబల్స్ అక్రమాలపై కఠిన చర్యలే పరిష్కారం

ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్



**రంపచోదవరంనియోజకవర్గం, డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మరియు రాజవొమ్మంగి మండలాల పరిధిలో ఆదివాసి భూములు విచ్చలవిడిగా అక్రమ కబ్జాలకు గురవుతున్నాయని, ఈ అన్యాయాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్ చేశారు. మంగళవారం తిమ్మాపురం గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో అమల్లో ఉన్న 1/70 చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తూ నాన్ ట్రైబల్స్ ఆదివాసి భూములను కబ్జా చేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మైదాన ప్రాంతాల నుంచి ఏజెన్సీ ప్రాంతాలకు వలసగా వస్తున్న నాన్ ట్రైబల్స్ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ, తప్పుడు పత్రాలతో పట్టాలు తయారు చేసుకొని భూముల్ని అక్రమంగా తమ పేర్ల మీదకు మార్చుకుంటున్నారని ఆరోపించారు. ఆదివాసుల నుంచి తమ సంఘానికి భారీగా ఫిర్యాదులు అందుతున్నాయని, అమాయక ఆదివాసులను కౌలు పేరుతో మోసం చేస్తూ కొన్నాళ్ల పాటు సాగు చేసి, అదే అదునుగా తీసుకొని సంతకాలు చేయించుకుని భూములు అమ్ముకున్నట్లు తప్పుడు అగ్రిమెంట్ పత్రాలు తయారు చేస్తున్నారని తెలిపారు. అయితే 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో భూముల కొనుగోలు, అమ్మకాలు పూర్తిగా నిషేధం అయినప్పటికీ నిబంధనలు ఉల్లంఘించబడుతున్నాయని విమర్శించారు. ఇటీవల ప్రభుత్వం చేపడుతున్న పోలవరం నిర్వాసితుల భూసేకరణలో కూడా తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని, పూర్వం నుంచీ ఆదివాసులు సాగు చేసుకుంటున్న భూములను నాన్ ట్రైబల్స్ అక్రమంగా పట్టా చేయించుకొని తరువాత వాటిని ప్రభుత్వం కొనుగోలు చేసేలా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు నాన్ ట్రైబల్స్ నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు కొనుగోలు చేయరాదని, వాటన్నీ నిజానికి ఆదివాసి భూములేనని స్పష్టం చేశారు. నాన్ ట్రైబల్స్ కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములు, ఆదివాసి భూములను వెంటనే స్వాధీనం చేసుకొని, అవి నిజంగా పోలవరం నిర్వాసితుల అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఆదివాసి భూములను అక్రమంగా కబ్జా చేసి లాభాలకు అమ్ముకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీటా ప్రసాద్, అడ్డతీగల మండల అధ్యక్షురాలు కారు అరుణ కుమారి, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో నిత్య పూజ అన్నదాన కార్యక్రమం

కందుల వెంకటేశ్వరరావు

**చెరుకుపల్లి డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని మాల వేసుకున్న దీక్షపరులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యం అని అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు కందుల వెంకటేశ్వరరావు అన్నారు. చెరుకుపల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం ఆవరణలో మంగళవారం అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాన్ని కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గత నెల 7వ తేదీ నుండి ఇక్కడ స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం పట్ల వేల సంఖ్యలో స్వాములు ఈక్కడ నిత్యం చద్ది సేవిస్తున్నారు. 26వ రోజు అయిన మంగళవారం చెరుకుపల్లి కస్తూరి వారి పేట స్వాములు అందరూ కలసి వందలాదిగా స్వాములకు చద్ది నైవేద్యాలను ఏర్పాటు చేశారు. భక్తులు, దాతలు ,కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో 41 రోజులపాటు ప్రతి సంవత్సరం ఇక్కడ నిత్య పూజ , చద్ది కార్యక్రమాలను నిర్వహిస్తుండటం విశేషం. డిసెంబర్ 15వ తేదీ వరకు స్వాములకు సద్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మాలాధారణ స్వాములందరు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని కమిటీ సభ్యులు తెలిపారు.

# రంగుల పిచ్చితో పేదల సొంతింటి కలను నీరుగార్చిన పాపం వైసీపీదే : ప్రత్తిపాటి

టిడ్కో ఇళ్లపై, జగన్ తీసుకున్న రుణం తమపై పడిందన్న బాధలో ప్రజలున్నారు.

ఏప్రియల్ నాటికి పట్టణంలో నిర్మిస్తున్న 5,520 టిడ్కోఇళ్లల్లో గృహ ప్రవేశాలు చేయిస్తాం.

ఫేజ్ -1 లో ఇళ్లు పొంది.. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న లబ్ధిదారులకు రుణమివ్వడానికి ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు ముందుకొచ్చాయి.

టిడ్కో గృహాల నిర్మాణం.. లబ్ధిదారులకు రుణమంజూరుపై అధికారులు, బ్యాంకర్లు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహాల్ని నిరుపయోగంగా మార్చి లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేసిందని, గత పాలకులు రంగుల పిచ్చితో పేదల సొంతింటి కలను నీరుగార్చారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని టిడ్కో గృహాల నిర్మాణం.. కేటాయింపు.. లబ్ధిదారులకు రుణ మంజూరు తదితర అంశాలపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి, మీడియాతో మాట్లాడారు.

**లబ్ధిదారులకు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ద్వారా రుణం..**

ఇళ్లు పొందిన లబ్ధిదారులకు జాతీయ బ్యాంకులు ఇప్పటికీ వివిధ కారణాలతో రుణాలు మంజూరు చేయలేదని, వారికి రుణాలు అందించేందుకు కొన్ని హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు. ఈజీ హౌసింగ్ ఫైనాన్స్, ఐ.ఐ.ఎఫ్.ఎల్ ఫైనాన్స్ సంస్థలు టిడ్కో లబ్ధిదారులకు రుణాలి వ్వడానికి ముందుకొచ్చాయన్నారు. ఇళ్లను సద్వినియోగం చేసుకునేవారికి నిబంధనలు సడలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామని సదరు సంస్థల ప్రతినిధులు చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. ఫేజ్ -1 లో అర్హత పొందిన 520 మంది లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వాల్సి ఉందని, వారంతా ఒకేసారి పూర్తిసొమ్ము కట్టినా, లేదా బ్యాంకులు, ప్రైవేట్ సంస్థల రుణం తీసుకున్నా ఇళ్లు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుం దన్నారు. ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు పదిరోజుల్లో రుణాలు అందించేలా చూస్తామని హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు.

**జగన్ రద్దుచేసి, పేదల ఆశలపై నీళ్లు చల్లాడు**

2014లో టీడీపీ ప్రభుత్వం పేదలకు సొంతిళ్లు అందించి వారి కలలను నిజం చేయాలనే గొప్పఆశయంతో కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టిందన్నారు. 80 నుంచి 90శాతం వరకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి రాజకీయాలకు అతీతంగా..ఎలక్ట్రానిక్ పద్ధతిలో డ్రా తీసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందచేయడం జరిగిందన్నారు. కానీ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం కేటాయించిన ఇళ్లను కూడా రద్దుచేసి, లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్లిందని, తామే సొంతంగా ఇళ్లు నిర్మించి ఇస్తామన్న వైసీపీనేతలు చివరకు పేదల్ని నమ్మించి మోసగించిందన్నారు. రూపాయి ఖర్చు లేకుండా పేదలకు ఇళ్లు అందిస్తామని నమ్మబలికిన జగన్.. టీడీపీప్రభుత్వం నిర్మించిన ఇళ్లపై తన పార్టీ రంగులు వేయించి, ఇళ్లపై తన బొమ్మలు వేయించుకొని చివరకు పేదల ఇళ్లను తాకట్టు పెట్టి రుణం పొందాడన్నారు. ఆ రుణభారం తమపై పడటంతో ఏం చేయాలో తెలియక పేదలు గగ్గోలు పెడుతున్నారని, జగన్ అధికారం కోల్పోయినా.. ఆయన పాపాలు మాత్రం ప్రజల్ని వేధిస్తూనే ఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేశాను...**

కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తప్పుల్ని సరిచేస్తూ.. అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. గతంలో దెబ్బతిన్న ఇళ్లకు మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనతోపాటు.. ప్రార్థనామందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సచివాలయ భవనాలు, కులవృత్తుల వారికి ప్రత్యేక గదులు, శ్మశానాల ఏర్పాటు వంటివి టిడ్కో గృహ సముదాయం వద్ద చేపట్టినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. టిడ్కో ఇళ్లలో నివాసముండే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్న సదుద్దేశంతో తాను వచ్చాక టిడ్కో సముదాయంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయించానని, అసాంఘిక కార్యకలపాలకు అడ్డుకట్ట వేయించడం జరిగిందని ప్రత్తిపాటి చెప్పారు.

**గృహ ప్రవేశాలు చేయిస్తాం..**

వచ్చే ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలనే కృత నిశ్చయంతో కూటమిప్రభుత్వం ఉందన్న ప్రత్తిపాటి. ఆ క్రమంలో పట్టణంలో నిర్మించిన 5,520 ఇళ్లల్లో ఏప్రియల్ నాటికి గృహప్రవేశాలు జరిగేలా కార్యాచరణ చేపట్టామన్నారు. ఇళ్లు పొందిన లబ్ధిదారులు వాటిలో నివాసముండకపోతే.. వారు అర్హులైన ఇతరులకు వాటిని అప్పగించాలని ఆయన సూచించారు. నివాసం ఉండకపోతే నీటి పంపులు, మరుగుదొడ్లు, పైపులు, ఎలక్ట్రిక్ వ్యవస్థ పాడవతున్నాయన్నారు. ఎవరో ఒకరు నివాసముంటే ఇళ్లు పాడైపోకుండా ఉంటాయని, తద్వారా ప్రభుత్వంపై అదనపు భారం పడదనేదే తమ ఉద్దేశమన్నారు. సమీక్ష సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, తుపాకుల అప్పారావు, మెప్మా పీడీ, బ్యాంకు అధికారులు , మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు , టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల్ని చిరు, వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి : ప్రత్తిపాటి







ట్రాఫిక్ కు, ప్రజలకు ఇబ్బంది లేకుండా వ్యాపారులు తమ కార్యకలాపాలు నిర్వహించుకోవాలి.

చిరు .. వీధి వ్యాపారులకు 25 తోపుడు బండ్లు అందచేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** చిరు, వీధి వ్యాపారులు ప్రయోజనాల కోసం కూటమిప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేయాలన్నఆలోచనలో ఉందని, ఇప్పటికే నెల్లూరు పట్టణంలో అధునాతన హంగులతో కొన్ని దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారులకు ఇవ్వడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని వీధి, చిరు వ్యాపారులకు జెడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు తో కలిసి తోపుడు బండ్లు అందచేశారు. స్థానిక రోటరీ క్లబ్ సభ్యులు, టీడీపీ నాయకులు కీ.శే తియ్యగుర కోటిరెడ్డి, మక్కెన చిన్నరమయ్య జ్ఞాపకార్థం రోటరీ విభాగం తయారుచేయించిన 25 బండ్లను 25 మంది లబ్ధిదారులకు అందించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై చిరు, వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలన్న ప్రత్తిపాటి. ఆర్థిక క్రమశిక్షణ, నాణ్యతతో కూడిన వస్తువులు, ఆహారపదార్థాల విక్రయంతో వ్యాపారంలో రాణించవచ్చ న్నారు.

**బ్యాంకులు చిరు, వీధి వ్యాపారులు ఉన్నతికి సహకరించాలి..**

చిరు, వీధి వ్యాపారుల పనితీరు, ప్రతిభ, ఆదాయాన్ని కొలమానంగా తీసుకొని బ్యాంకులు వారి వ్యాపారా భివృద్ధికి సహకరించాలని ప్రత్తిపాటి సూచించారు. పట్టణంలోని చిరు, వీధి వ్యాపారులకు ప్రభుత్వపరంగా అవసరమైన సహాయసహకారాలు అందిస్తామని, వారు కూడా బాధ్యతాయుతంగా వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. ప్రధాన కూడళ్లలో వ్యాపారాలు చేసుకునేవారికి తోపుడు బండ్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ట్రాఫిక్ కు అడ్డంకులు లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చిరు వ్యాపారులు తమ కార్యకలాపాలు కొనసాగించుకోవాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. తోపుడు బండ్లు అందించిన రోటరీ క్లబ్ సభ్యులు ఉప్పుటూరి ప్రసాద్, రామ సుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు, అడుసుమల్లి మోహనరావు తదితరులకు ఈ సందర్భంగా ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్థానిక విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందజేత, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో కూడా తమ వంతు సేవలందిస్తున్న రోటరీ క్లబ్ నిర్వాహకుల సేవలు వెలకట్టలేనివని ప్రత్తిపాటి చెప్పారు.

**కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా,**

జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, మల్లెల శివనాగేశ్వరరావు, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, రోటరీ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహీ కేర్ డయాలిసిస్ సెంటర్ సేవలు

డయాలసిస్ మేనేజర్ పి నాగార్జున నాయక్




**పుల్లల చెరువు డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మార్కాపురం రోడ్డు ఏరియా హాస్పిటల్ నందు ఉచిత డయాలసిస్ సెంటర్ ఏర్పడింది. కిడ్నీ, కిడ్నీ సమస్యలు, కిడ్నీ సైజ్ మారటం కానీ, కిడ్నీ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న పేషెంట్స్ కి మన యర్రగొండపాలెం ఏరియా హాస్పిటల్ నందు స్పెషల్ డాక్టర్లతో మెరుగైన వైద్యం అందుతుంది. రాహీ కేర్ డయాలిసిస్ సెంటర్ సేవలు: సంపూర్ణ డయాలిసిస్ సేవలు:- ఆధునిక పరికరాలతో అత్యాధునిక హీమోడయాలిసిస్ సేవలు.

నిపుణుల బృందం:- నెఫాలజిస్లట్లు, సర్టిఫైడ్ టెక్నీషియన్లు, మరియు అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది.

**రోగి- కేంద్రత దృష్టికోణం:-** వ్యక్తిగత శ్రద్ధతో సౌకర్యవంతమైన మరియు శుభ్రమైన వాతావరణం.

**అత్యవసర సేవలు:-** అత్యవసర పరిస్థితులకు త్వరితమైన ప్రతిస్పందన మరియు నిమిషం 24 గంటల సహాయం.

**ఆహారం %ు% జీవనశైలి మార్గదర్శకాలు:-** డయాలిసిస్ సమయంలో ఆరోగ్యకరమైన జీవితానికి పోషక సలహాలు.

"రాహీ కేర్ మీ జీవిత నాణ్యతను మెరుగుపరచడానికి విశ్వసనీయ, నిపుణత మరియు సానుభూతి గల డయాలిసిస్ సేవలను అందించడానికి కట్టుబడి ఉంది. రుళ్ళు 10,000 నెలవారీ పెన్షన్ ం ఉచిత డయలిసిస్ సేవలు మేము పెన్షన్ ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకోవడంలో సహాయపడుతున్నాము మరియు ఉచిత డయలిసిస్ చికిత్స అందిస్తున్నాము.మరింత సమాచారం కొరకు మమ్మల్ని సంప్రదించండి! మరింత సమాచారం కొరకు మమ్మల్ని సంప్రదించండి! డయాలసిస్ మేనేజర్ పి .నాగార్జున నాయక్(%రాజవీ ) సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్:- 6305309564, 86888462371

# అంగరంగ వైభవంగా డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్

పాస్టర్స్ ఫ్యామిలీ ఐక్య క్రిస్మస్ మన్నా జూబ్లీ చర్చ్ అమలాపురం



**డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** క్రీస్తు జననం సందర్భంగా డిసెంబర్ మాసం హడావిడి ప్రారంభం, కుల మతాలకతీతంగా యేసుక్రీస్తు జననం చిహ్నమైన నక్షత్రాలు దేవాలయాలలో, వీధులలో వివిధ సైజులలో ఏర్పాటు చేస్తుండగా, క్యారల్స్ నిర్వహిస్తుండగా క్రిస్మస్ సంబరాలు ప్రారంభమయ్యాయి. సోమవారం సాయంత్రం 5గం" అమలాపురం,నల్లవంతెన మన్నా జూబ్లీ చర్చ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఐక్య క్రిస్మస్ ప్రెసిడెంట్: పాస్టర్ కారల్ డేవిడ్ కొమానపల్లి, సెక్రటరీ : యెహోషువ ముంగి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రారంభంలో క్రీస్తు జననం గీతాలు ఆలపించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పలగుప్తం ప్రార్థన శక్తి వ్యవస్థాపకులు పాస్టర్: చిక్కం ఇస్సాకు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. దైవజనులు కష్ట కాలంలో ఉన్నప్పుడు ఎవరూ పట్టించుకోరు. ఈ ఫెలోషిప్ కష్టకాలంలో ఆదుకునే ఫెలోషిప్ గా దేవుడు చేస్తున్నాడు. అని తెలియజేశారు. అమలాపురం, ముమ్మిడివరం, పి గన్నవరం, రాజోలు, కొత్తపేట, రామచంద్రపురం జోన్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు శుభములు తెలియజేశారు. క్యాండిల్ సర్వీస్, క్రిస్మస్ కేక్ కటింగ్ క్రిస్మస్ కానుకగా వచ్చిన దైవజనులకు, దైవజనురాంద్రకు పరిశుద్ధ గ్రంథములు (బైబిల్) బహుకరించారు. మరియు

**జిల్లా క్యాబినెట్ వారు :** ఇటీవల ప్రభువు నందు నిద్రించిన(చనిపోయిన) దైవజనులు మద్ద బాబూజీ, దావీదు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్స్: రెవ.విక్టర్ నందా, రెవ. ఎర్నెస్ట్ తాతపూడి, రెవ. యు భాస్కర రావు, జాయింట్ సెక్రెటరీ: రెవ.అబ్రహం పిన్ని, ట్రెజరర్: రెవ.ఇమ్మానుయేలు జిల్లా నలుమూలల నుండి వందలాదిమంది పాస్టర్స్ కుటుంబాలతో పాల్గొని దేవుని ఆరాధించారు.

# బందేల సుబ్బారావును మృతదేహాన్ని పరామర్శించిన అధ్యక్షులు పోట్ల గోవిందు



**పుల్లల చెరువు డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం అక్కపాలెం గ్రామంలో మంగళవారం అకాల మృతి చెందిన మాజీ సర్పంచ్ బందేల సుబ్బారావు పార్థివ దేవానికి పూల మాల వేసి నివాళి అర్పించిన పుల్లల చెరువు మండలం టీడీపీ అధ్యక్షుడు పొట్ల గోవిందు ఈ సందర్భంగా మీ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో , పుల్ల చెరువు మండల టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు, ఎంపీపీ కందుల వెంకటయ్య , రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య , సీనియర్ నాయకుడు రెంటపల్ల సుబ్బరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ , మేడికొండ లక్ష్మణ్ నారాయణ ,సిద్ధనపాలెం సుబ్బారావు , అక్కపాలెం మాజీ సర్పంచ్ యర్రయ్య ,కిష్టమూర్తి ,అలాగే అక్కాపాలెం టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ







**నర్సీపట్నం డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్దబొడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర సొంత నిధులతో స్టడీ మెటీరియల్ ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జనసేన చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో చదువు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మంచి లక్ష్యాలు పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి మంచి స్థాయికి చేరుకోవాలనే దృష్టితో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని సూర్యచంద్ర స్పష్టం చేశారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ లభిస్తే వారు పెద్ద స్థాయిలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, అలివేలు మంగ, వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ వాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభను చాటిన రెయిన్బో హై స్కూల్ విద్యార్థులు







**యర్రగొండపాలెం డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ప్రతిభను చాటిన రెయిన్బో హై స్కూల్ విద్యార్థులు మంగళవారం నిర్వహించిన వివిధ పాఠశాల విద్యార్థులు, విద్యార్థినీలకు "క్వీన్స్ అల్కలిన్" వారు మండలస్థాయిలో నిర్వహించిన ఇంగ్లీష్ గ్రామర్ టాలెంట్ టెస్ట్ లో రెయిన్బో హై స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను చాటారు. ఎ. కృష్ణ కుమార్ ప్రధమ స్థానంలో, ఒ. అఖిల ద్వితీయ స్థానంలో,ఎన్. ధనలక్ష్మి తృతీయ స్థానంలో నిలిచారు. వారికి యర్రగొండపాలెం విద్యాశాఖాధికారులు పి ఆంజనేయులు మరియు ఎస్ మల్లు నాయక్ బహుమతులు అందచేసి వారి ప్రతిభకు అభినందనలు తెలిపారు.

# స్పౌజ్ పింఛన్ పంపిణీ విజయవంతం పాఠశాల భోజనంపై సర్పంచ్ ఆకస్మిక తనిఖీ

పిల్లల భోజనంలో నిర్లక్ష్యం ఉండరాదు అధికారులకు తెలియజేస్తానన్న సర్పంచ్ ఆనంద్ రెడ్డి





**రంపచోడవరం, డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం, తామరపల్లి పంచాయతీ పరిధిలోని గోపవరం గ్రామంలో సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో స్పౌజ్ పింఛన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి నెలా సచివాలయ సిబ్బంది నేరుగా లబ్ధిదారుల ఇంటికి వచ్చి పింఛన్లు అందజేస్తారని, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలు అర్హులందరికీ అందేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తామని అన్నారు. అనంతరం సర్పంచ్ ఆనంద్ రెడ్డి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల గురువారం నుంచి పిల్లలకు గుడ్డులు (అండలు) పెట్టడం లేదని తెలుసుకున్నారు. దీనిపై ఉపాధ్యాయులను ప్రశ్నించగా, గుడ్డుల స్టాక్ ఇంకా సకాలంలో సరఫరా కాలేదని, ఈ విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని వారు తెలిపారు. దీనిపై స్పందించిన సర్పంచ్ ఆనంద్ రెడ్డి, పిల్లల భోజనంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, మెనూ ప్రకారం ఆహారం తప్పనిసరిగా ఇవ్వాల్సిందే అని హెచ్చరించారు. ఈ అంశాన్ని తాను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే చర్యలు తీసుకునేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గంగా, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వీరయమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అర్హత కలిగిన వారు విద్యా వాలంటీర్లకి దరఖాస్తు చేసుకోవచ్చు

**డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం మండలం ఎంవి రాజుపాలెం ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు విద్యా వాలంటీర్లను జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా నియమిస్తున్నట్లుగా మండల విద్యాశాఖ అధికారి టి యు మనోరంజని తెలిపారు. ఆ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషు, బైలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ ఆ నాలుగు పోస్టులు కి వాలంటీర్లు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. కావున అర్హత కలిగిన వారు డిసెంబర్ 3 , 4లో తేదీల్లో సంబంధిత పత్రాలతో మండల విద్యా మండల కేంద్రం కర్లపాలెం లో ఉన్న ఎంవీరాజుపాలెం ఆఫీస్ నీ సంప్రదించగలరని ఆమె ఒక ప్రకటన తెలిపారు.

# విద్యుత్ ప్రమాద బాధితులకు కూటమి ప్రభుత్వం అండ

బాధిత కుటుంబాలను పరామర్శించిన యర్రగొండపాలెం టిడిపి ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**త్రిపురాంతకం డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం కొత్త అన్న సముద్రం గ్రామంలో నిన్న ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన పచ్చిగొర్ల విజయ్, వీర్నాపాటి దేవయ్య కుటుంబాలను మంగళవారం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ధైర్యం తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మృతి చెందిన వారి కుటుంబాలతో ఫోన్ లో మాట్లాడి మృతి చెందిన వారి ఇరువురికి త్వరలోనే 5 లక్షల చొప్పున అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గాయపడిన పచ్చిగొర్ల పిచ్చయ్య, యోహాన్, దావీదు లను వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఎరిక్షన్ బాబు వారికి సొంత నిధులతో రు 40000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, త్రిపురాంతకం తహసిల్దార్, త్రిపురాంతకం మండల అధ్యక్షులు మేకల వల రాజు మరియు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలి





వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

**ప్రత్తిపాడు డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. నియోజకవర్గానికి వైసీపీ కోఆర్డినేటర్ గా నియమితులై ఏడాది పూర్తయిన సందర్భంగా నియోజకవర్గంలో పలు గ్రామాల నుండి వైసీపీ నాయకులు వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశి పూలమాలతో సత్కరించారు. కార్యకర్తలను నాయకులను కలిసిన అనంతరం గిరిబాబు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి నాపై నమ్మకం ఉంచి నియోజకవర్గానికి కోఆర్డినేటర్ గా నియమించినందుకు జగన్ కు ధన్యవాదాలు తెలిపారు. నాకు రాజకీయాలు కొత్తయినప్పటికీ కొన్ని దశాబ్దాల కాలం నుండి మా కుటుంబం రాజకీయాల్లో ఉండడంతో నియోజకవర్గంలో ప్రజలు ఎప్పటికీ మాపై చూపిస్తున్న అభిమానం నియోజకవర్గంలో నాకు తోడుగా ఉంటూ ఆదరభిమానాలు చూపిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మీరు చూపిస్తున్న అభిమానానికి మీ రుణం తీర్చుకోలేనని గిరిబాబు తెలిపారు.

# విద్యార్థుల కళాశాల సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలి

**గుంతకల్లు ప్రతినిధి డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలి ఆర్టీసీ డిపో ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు ధర్నా స్థానిక గుంతకల్ పట్టణంలో ఆర్టీసీ డిపో ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణానికి గ్రామీణ ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసించడానికి గుంతకల్ పట్టణానికి వస్తున్నారు అందులో ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, డిప్లమో కళాశాల చదువుతున్న విద్యార్థులు ఉన్నారని ప్రతిరోజు గుత్తి నుంచి గొల్లల దొడ్డి,పాతకొత్తచెరువు, నక్కన దొడ్డి, నరసాపురం గ్రామీణ ప్రాంతాల నుంచి దాదాపుగా వందల మంది గుంతకల్లు పట్టణానికి వస్తున్నారని ఈ ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి విద్యార్థులకు ఉదయం 7:00 గంటలకు ఒక బస్సు తర్వాత ఉదయం 10:30 గంటలకు కు మరొక బస్సు వస్తుందని అదేవిధంగా గుంతకల్లు నుంచి గుత్తి అనంతపురం వెళ్లేటువంటి ఎక్స్ప్రెస్ బస్సులు ప్రభుత్వ నిబంధనలో ఆధారంగా పాతకొత్తచెరువు లో బస్ స్టాప్ ఉన్నప్పటికీ



ఈ నిబంధనలో ఎవరు పాటించడం లేదని పాత కొత్త చెరువు గ్రామం లో బస్టాండ్ దాదాపు మూడు గ్రామాలకు అనుబంధంగా ఉందని దాదాపు ఇక్కడ 2400 మంది జనాభా కలిగి ఉన్నారని ఈ గ్రామంలో ఒక హైస్కూలు,హాస్టల్,బ్యాంకు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నత పశు వైద్యశాల,ప్రధాన రైల్వే స్టేషన్ కూడా గ్రామంలో ఉందని ఆర్టీసీ అధికారులు డ్రైవర్ కండక్టర్లు బస్సులు బస్టాండ్ లో కాకుండా హైవే పై వెళ్లే ప్రయత్నం చేస్తున్నారని దీనివలన విద్యార్థులు కళాశాల సమయానికి రాలేకపోతున్నారని టెన్త్,ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి నెలలో ఉన్నాయి డిగ్రీ,డిప్లమో పరీక్షలో ఈనెల చివరి నుంచి ప్రారంభమవుతున్నాయి ఇలాంటి తరుణంలో కళాశాల సమయానికి ఆర్టీసి బస్సులో లేకపోవడం ఆర్టిసి అధికారుల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం అంటే పేద మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నం తప్ప దీంట్లో మరొక ఆలోచన ఏమీ లేదని ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందిస్తూ విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ప్రత్యేకమైన ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కోరడం జరిగింది. ధర్నా కార్యక్రమం సందర్భంగా ఆర్టీసీ డిఎం గారు ఫోన్ ద్వారా స్థానిక అధికారులను సంప్రదించి ధర్నాలో ఉన్నటువంటి నాయకుల తో మాట్లాడి ఒక వారం పాటు సమయం ఇవ్వండి అని బస్సులు సర్దుబాటు చేసి విద్యార్థులకు బడి బస్సులు ఏర్పాటు చేస్తానని చెప్పి అర్టీసీ %ఐవీ% విద్యార్థి నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు డిఎం గారి ఇచ్చిన మాట నిలుపుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులను కలుపుకొని బడి బస్సుల సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిషోర్,సమీర్,పవన్, వెంకటేష్, చిన్న తదితర విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు

# చింతపల్లి రైతులకు పత్తి పురుగు నివారణపై అవగాహన

ఇన్‌పుట్ పంపిణీతో రైతులకు శాస్త్రవేత్తల మార్గదర్శనం..

**నందికొట్కూర్ డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా మిడ్తూరు మండలం చింతపల్లి గ్రామంలో పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నియంత్రణపై శిక్షణ మరియు ఇన్‌పుట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో %=ూ=ూ% నంద్యాల ప్రధాన శాస్త్రవేత్త డా. కే. అశోక్ కుమార్, శాస్త్రవేత్తలు ఎం. శివరామకృష్ణ, కె. మోహన్ విష్ణువర్ధన్, %ూణూ% గిరీష్, మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, మల్లికార్జున రెడ్డి, %ూూ% లు హరిత, అబ్దుల్, కాజా అశోక్, శ్రీను మరియు రైతులు పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు రైతులకు పత్తిలో గులాబీ పురుగు నియంత్రణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, సరైన విత్తనాల ఎంపిక, లింగాకర్షణ బుట్టల వినియోగం ముఖ్యమని సూచించారు. అనంతరం రైతులకు క్రిమిసంహారక మందులు, లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు.ఎడీఏ గిరీష్ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. %పీూ% పీరు నాయక్ రైతులకు ప్రస్తుత పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.

# రామచంద్రపురంలో కోలాహలంగా షష్ఠి వేడుకలు



తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**ప్రత్తిపాడు డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం,కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయం వద్ద తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో మరియు సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ పర్యవేక్షణలో మంగళవారం మహా అన్న సమారాధన నిర్వహించారు.నియోజకవర్గ వ్యాప్తంగా



అన్ని గ్రామాల ప్రజలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి భక్తులు ఈ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ కోఆర్డినేటర్ తుమ్మలపల్లి సాయి చందు ఏర్పాట్లను పర్యవేక్షించారు.జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం షష్టి మహోత్సవాలు అనంతరం ఈ మహా అన్న సమారాధాన ఏటా నిర్వహిస్తున్నామన్నారు.అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 20వేల మంది పైగా భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్,డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పి మాజీ ప్రతిపక్ష నేత,కాకినాడ జిల్లా పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జ్ తోట నవీన్,ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ బస్వా వీరబాబు,మాజీ జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు,ఎంపీపీ తోట రవి,జడ్పీటీసీ తోట గాంధీ,తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా,రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను,ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు,దాసరి తమ్మన్న దొర,వరుపుల తమ్మయ్యబాబు,సూరంపాలెం బాలు, మేడిబోయిన శ్రీను,ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్,పాఠంశెట్టి రమేష్,దాడి చిన్న బుజ్జి,గంధం ప్రభాకర్,ఎల్లపు దొరబాబు,మాదారపు వీరబాబు,బోండా నందిబాబు, మరిసే రామకృష్ణ,గవర సుధాకర్,గోనశివ,మురళీకృష్ణ, తేజ,నాని,దోసపాటి సుబ్బారావు,కాయల మణికంత,పాలెం బాబీ పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు జిల్లా కార్యదర్శులు, వీర మహిళలు తదితర ప్రముఖులు హాజరై సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

# పేద ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం



టిడిపి నాయకులు మూడమంచు శ్రీనివాసులు

**యర్రగొండపాలెం డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసే ప్రభుత్వ మని యర్రగొండపాలెం టిడిపి నాయకులు మూడమంచు శ్రీనివాసులు అన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం పట్టణంలోని 28వ బూతులో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి, ఏమైనా సమ స్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూడమంచు శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో అవ్వతాతలకు, వితంతు వులకు, వికలాంగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు అందజేస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిందన్నారు. అధికారం లోకి వచ్చిన వెంటనే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా కూడా పింఛన్లు పెంచి ఇచ్చిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.

# రామచంద్రపురంలో కోలాహలంగా షష్ఠి వేడుకలు

తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**కాకినాడ జిల్లా కిర్లంపూడి డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయం వద్ద తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో మరియు సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ పర్యవేక్షణలో మంగళవారం మహా అన్న సమారాధన నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు సుబ్రమణ్యేశ్వర స్వామి భక్తులు ఈ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ కోఆర్డినేటర్ తుమ్మలపల్లి సాయి చందు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం షష్టి మహోత్సవాలు అనంతరం ఈ మహా అన్న సమారాదాన ఏటా నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 20వేల మంది పైగా భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది



లేకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ తోట సుధీర్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, కాకినాడ పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జ్ తోట నవీన్, ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ బస్వా వీరబాబు, మాజీ జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జానపరెడ్డి బాబు, ఎంపీపీ తోట రవి, జడ్పీటీసీ తోట గాంధీ,తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా,రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, దాసరి తమ్మన్న దొర, వరుపుల తమ్మయ్యబాబు, సూరంపాలెం



బాలు, మేడిబోయిన శ్రీను,పాఠంశెట్టి రమేష్, దాడి చిన్న బుజ్జి, గంధం ప్రభాకర్,ఎల్లపు దొరబాబు,మాదారపు వీరబాబు, మరిసే రామకృష్ణ,గవర సుధాకర్, గోనశివ, మురళి కృష్ణ, తేజ, నాని, దోసపాటి సుబ్బారావు, కాయల మణికంత, పాలెం బాబీ పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు జిల్లా కార్యదర్శులు, వీర మహిళలు తదితర ప్రముఖులు హాజరై సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

# యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ కంఠస్థ పోటీలలో 6 మంది విద్యార్థులకు జిల్లా స్థాయికి

**యర్రగొండపాలెం డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఉమర్ బిన్ ఖత్తాబ్ మస్జిద్‌లో 12 సంవత్సరాల లోపు బాలబాలికల కోసం ఖుర్ఆన్ కంఠస్థ పోటీల ప్రీ-క్వార్టర్ ఫైనల్‌ను యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ మరియు జమాఅతే ఇస్లామీ హింద్ సంయుక్తంగా నిర్వహించింది. మొత్తం 25 మంది పాల్గొన్న ఈ పోటీల్లో 6 మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించారు. ఈ నెల 14న



మార్కాపురంలో జరగనున్న జిల్లా క్వార్టర్ ఫైనల్‌కు ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రకటించిన నిర్వాహకులు అబ్దుల్ గాఫ్ఫార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఈ పోటీలను నిర్వహించడం పిల్లల్లో ఖుర్ఆన్ పట్ల ఆసక్తి, అభిరుచి పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఖుర్ఆన్ కంఠస్థానికి ప్రోత్సహించాలని, ప్రతి పిల్లవాడు ఖుర్ఆన్‌ను పూర్తిగా నేర్చుకునేలా శ్రద్ధ పెట్టాలని కోరారు. ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మరియు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జమాఅతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రసూల్, సభ్యులు గాఫ్ఫార్, సుబాని, అతహర్ బాషా, మొధిన్, ఎస్ఐఓ పట్టణ అధ్యక్షులు రియాజ్, సభ్యులు నాసర్, ఇర్ఫాన్, అరాఫత్, మౌలానా మహ్మద్ హుస్సైన్, మౌలానా అద్నాన్, మౌలానా బాషా తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.88 లక్షల పింఛన్ల సొమ్ము తో వేటనరీ అసిస్టెంట్ పరార్.!




పోలీసులకు, ఎంపీడీవో కు గ్రామస్తులు పిర్యాదు.

**కొయ్యూరు, అల్లూరు జిల్లా డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** నెల నెల కూటమి ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును పంపిణీ చేయకుండా ఆ గ్రామ పంపిణీ దారుడైన వేటనరీ అసిస్టెంట్ పరారైన సంగతి చోటు చేసుకుంది. పింఛన్ల సొమ్ము పంపిణీ చేయాల్సిన సదరు వేటనరీ అసిస్టెంట్ కు ఎన్నీ ఫోన్లు చేసిన తిరిగి ఫోన్ లిఫ్ట్ చేయకపోవటంతో వేటనరీ అసిస్టెంట్ పరారైనట్లు గా ఆ గ్రామస్తులు అంతా భావించి మండల అభివృద్ధి



అధికారికి, పోలీసులకు పిర్యాదు చేసినట్టు తెలిపారు. కొయ్యూరు మండలంలోని ఎం. మాకవరం సచివాలయం పరిధిలో చింతలపూడి గ్రామానికి పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ను మధ్యాహ్నం దాటిన వేటనరీ అసిస్టెంట్ రాకపోవటంతో ఆతను పరారైనట్లు భావించి కలకలం లేవడంతో స్థానిక పోలీసులకు, ఎంపీడీవో కు పిర్యాదు చేసినట్టు గ్రామస్తులు తెలిపారు. చింతలపూడి పంచాయితీ లోని లోద్దిపాకల , లుబర్తి గ్రామాలలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు దాదాపు రూ. 2.88లక్షల రూపాయిలు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే నెల నెల పింఛన్లు పంపిణీ చేసే వేటనరీ అసిస్టెంట్ ఒకటో తేదీన రాకపోవటం అతను అదృశ్య మయ్యాడనీ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఆయన 1వ తేదీ సాయింత్రం వరకు రాకపోవటం తో గ్రామస్తులు అంతా ఎంపీడీవో, పోలీసులకు పిర్యాదు చేసినట్టు తెలిపారు. వేటనరీ అసిస్టెంట్ కోసం సంభదిత సచివాలయం కార్యదర్శి, మరియూ ఆ గ్రామస్తులు ఎన్ని ఫోన్లు చేసినా లిఫ్టీ చేయకపోవటంతో అందరూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ లిఫ్ట్ చేయక, ఆఫీస్ కి రాక పింఛన్ల సొమ్ము తో వేటనరీ అసిస్టెంట్ ఏమైనట్టు అని సర్వత్రా ఉత్కంఠ రేపటం తో ప్రత్యామ్నాయంగా పోలీసులకు, ఎంపీడీవో పిర్యాదు చేసినట్టు చింతలపూడి పంచాయితీ గ్రామస్తులు, కార్యదర్శి తెలిపారు. దీనిపై ఎంపీడీవో ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, పై అధికార్లు కు తెలియజేసినట్టు ఎంపీడీవో జీవిడి ప్రసాద్ తెలిపారు.

# నేడు చెముడులంక కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర.



**ఆలమూరు, డిసెంబర్ 2(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చెముడులంక గ్రామ దేవత కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం బుధవారం జరగనుంది.గరగ నృత్యాలు,డప్పు వాయిద్యాలు, బాణసంచా కాల్పుల మధ్య సాగే జాతర మహోత్సవంకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు.జాతీయ రహదారిని ఆనుకొని ఈ ఉత్సవాలు జరగనున్నందున ఎలాంటి ప్రమాదాలు జరగకుండా స్థానిక ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే జాతర సందర్భంగా ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాల అలంకరణతో ఆలయ కమిటీ వారు తీర్చిదిద్దారు. గురువారం అమ్మవారి తీర్థ మహోత్సవం నిర్వహించనున్నారు.

# బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్‌లో 10 వాహనాల బహిరంగ వేలం..

డిసెంబర్ 5న ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహణ..



**నందికొట్కూర్ డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ఎస్పీ, డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన సారాయి, లిక్కర్ కేసులకు సంబంధించిన 10 వాహనాలను డిసెంబర్ 5వ తేదీ ఉదయం 11 గంటలకు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు.ఈ వేలంలో పాల్గొనదలచిన వారు బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి తగిన ధరావతి చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసిందిగా ఎస్సై తిరుపాలు తెలియజేశారు.

# కిర్లంపూడి శ్రీ సూర్యరామా థియేటర్లో సందడి చేసిన జగన్నాథ్ మూవీ హీరో భరత్

**ప్రత్తిపాడు(అఖండభూమి న్యూస్ డిసెంబర్ 2):** జగన్నాథ్ మూవీ హీరో రాయలసీమ భరత్ కిర్లంపూడిలో సందడి చేశారు.భరత్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్లో నిర్మించిన జగన్నాథ్ మూవీ ప్రమోషన్లో భాగంగా కాకినాడ జిల్లా కిర్లంపూడి శ్రీ సూర్యరామా థియేటర్ కి హీరో రోల్ తో పాటు నిర్మాతగా వ్యవహరించిన రాయలసీమ భరత్ మంగళవారం విచ్చేసి సందడి చేసారు.ఈ



సందర్భంగా హీరో రాయలసీమ భరత్ మాట్లాడుతూ డిసెంబర్ 19 న ప్రపంచ వ్యాప్తంగా మా జగన్నాథ్ మూవీ విడుదల కాబోతుందని,ఎటువంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చిన తనని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు.ఈ సినిమా చాలా బాగా వచ్చిందని,అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందని,థియేటర్లో సినిమా చూసి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సహ నిర్మాత మదినే దుర్గారావు,ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ సోరపురెడ్డి పెదబాబు ఉన్నారు.

# ఆలమూరు,జొన్నాడ సెంటర్లో వాహనాల చెకింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసిన సిఐ, ఎస్సై.





**ఆలమూరు, డిసెంబర్ 2(అఖండ భూమి న్యూన్):** ఆలమూరు మండల పరిధిలోని ఆలమూరు,జాతీయ రహదారి (216ఏ) పై జొన్నాడ వద్ద మంగళవారం వాహనాల చెకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసినట్లు ఆలమూరు ఎస్సై జి నరేష్ తెలియజేసారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ వారి ఉత్తర్వులపై రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ మరియు ఆలమూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి నరేష్ యాక్సిడెంట్లు తగ్గించుట కొరకు మరియు రోడ్ సేఫ్టీ లో భాగంగా ఆలమూరు సెంటర్లో ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనాల రికార్డులను కలిగి ఉండాలని తెలియజేస్తూ జొన్నాడ సెంటర్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి హైవే రోడ్ లో మద్యం సేవించి ట్రాక్టర్ నడుపుతున్న ఆసామిని అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు మరియు ఓవర్ లోడు, ట్రాఫిక్ నిబంధనలు పాటించని పదిమంది వాహనదారులపై కేసులు నమోదు చేసి పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు వారు తెలియజేసినారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో సిఐ, ఎస్సై తో పాటు హైవే పోలీసు సేఫ్టీ సిబ్బంది, ఆలమూరు స్టేషన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సు కు తప్పిన పెను ప్రమాదం. ప్రయాణికులు క్షేమం

**జి.మాడుగుల డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** కులుపాడు వద్ద ఆర్టీసీ బస్సుకు అతి పెద్ద ప్రమాదం తప్పింది. పాడేరు నుంచి జి.మాడుగుల మండలం, గెమ్మెలి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కులుపాడు సమీపంలో ప్రమాదానికి గురైంది. ఈ మార్గంలో



జాతీయ రహదారి పనులు కొనసాగుతుండగా, వర్షం కారణంగా రహదారి బురదమయమై ప్రమాదకరంగా మారింది. కులుపాడు గ్రామం దాటిన తర్వాత ఉన్న ఘాట్ రోడ్డులో బస్సు అదుపుతప్పి ఒక వైపు ఒరిగిపోయింది. పరిస్థితి విషమించకముందే ప్రయాణికులు అప్రమత్తమై కిందికి దిగి బయటపడటంతో భారీ ప్రమాదం తప్పింది. మరికొన్ని అడుగులు ముందుకు జారిపోతే బస్సు లోయలో పడే అవకాశం ఉందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్ బస్సును వేగంగా నడపడంతోనే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు సఆరోపించారు. ఘాట్ ప్రాంతాల్లో అనుభవం ఉన్న డ్రైవర్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# జాతీయస్థాయిలో ఘంటసాల సాంస్కృతిక చైతన్య ఉద్యమం విస్తరింప చేయుటకు 14వ జాతీయ మహాసభలు



**డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్):** న్యూఢిల్లీ ఆంధ్ర భవన్లో డిసెంబర్ 4వ తేదీన ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక .. మరియు ఆది లీల ఫౌండేషన్ . సంయుక్తఆధ్వర్యంలో.. ఘంటసాల గారి 1o3వ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని ఆంధ్ర భవన్లో జరుపుతున్నామని. ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

### తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి..

## వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు. రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

**ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..**

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

**వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో**

వెదజల్లటం రైతుకు చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

## చదువుకు దూరంగా చిన్నారులు



బడి బయటే బాల్యం బండబారిపోతున్నది. ఆట పాటల్లో, చదువు సంధ్యల్లో మునిగితేలాల్సిన పిల్లలు ఏదో ఒక కారణంతో పలకాబలపానికి దూరమైపోతున్నారు. బడికి వెళ్లాల్సిన బాల్యానికి 6 నుంచి 17 సంవత్సరాల వయసును కొలమానంగా తీసుకుంటారు. ఈ వయోపరిధిలోని పిల్లలు బడిలో ప్రాథమిక లేదా హైస్కూల్ విద్యలో నమోదై ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా ఈ వయసు పిల్లలు చదువులు మానేయడం అంతకంతకూ పెరుగుతున్నది. ఓవైపు నమోదు తగ్గిపోతున్నది. మరోవైపు మధ్యలో చదువు మానేసేవారి సంఖ్యా పెరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 2025లో ఇలాంటి పిల్లల సంఖ్య 27.2 కోట్లు దాటింది. యునెస్కో విశ్వ విద్యా పర్యవేక్షణ (జెమ్) బృందం తాజా నివేదిక ఈ వివరాలు వెల్లడించింది. బడికి వెళ్లలేని/వెళ్లని చిన్నారుల సంఖ్య గతేడాది అంచనాలతో పోలిస్తే స్వల్పంగా (3.1%) పెరగడం గమనార్హం. మొత్తంగా చూస్తే బడివయసు పిల్లల్లో చదువుకోనివారు ప్రాథమిక దశ పిల్లలు 11 శాతం (7.8 కోట్లు), దిగువ సెకండరీ దశ పిల్లలు 15 శాతం (6.4 కోట్లు), ఎగువ సెకండరీ దశ పిల్లలు 31 శాతం (13 కోట్లు) ఉన్నారు. రాజకీయ అస్థిరతలు, పేదరికం, వసతుల లేమి ఇందుకు ప్రధాన కారణాలని చెప్పక తప్పదు. ఘర్షణాత్మక ప్రాంతాల్లో బడికి వెళ్లలేని పిల్లల సంఖ్య రికార్డులకు ఎక్కిన దానికన్నా తక్కువే ఉంటుందని నివేదిక సూచించింది. ఉదాహరణకు గాజా వంటి నిత్య సంక్షుభిత ప్రాంతాల్లో లెక్కలు తీయడమూ అనేక ఇబ్బందులతో కూడుకుని ఉంటుందనేది తెలిసిందే. పిల్లలు చదువుకోలేకపోవడానికి లింగవివక్ష కూడా కారణమవుతున్నది. అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేజిక్కించుకున్న తర్వాత బాలికలు బడికి వెళ్లవద్దని నిషేధం విధించడంతో ఎందరో చదువుకు దూరమయ్యారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4 (ఎస్డీజీ-4) అనే చొరవను చేపట్టింది. ఇందులో ప్రభుత్వాలు తమతమ జాతీయ లక్ష్యాలు సాధిస్తే 2030 నాటికి చదువుకోలేని పిల్లల సంఖ్య 16.5 కోట్లకు తగ్గుతుందని అంచనా వేశారు. అయితే ఈ ఏడాది ఈ లక్ష్య సాధనలో 4 శాతం వెనుకబడిపోవడంతో 7.5 కోట్ల లోటు ఏర్పడటం ఆందోళన కలిగిస్తున్నది. ఎస్డీజీ-4లో ఇండియా మిశ్రమ ఫలితాలు సాధించడం గమనార్హం. భారత్ స్కోర్ కొంత మెరుగుపడినప్పటికీ కొన్ని అంశాల్లో ఇంకా వెనుకబడి ఉన్నది. ప్రైమరీ స్కూళ్లకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంలో, ప్రీ-ప్రైమరీ టీచర్ల అర్హతల్లో ముందంజ సాధించినప్పటికీ తొలినాళ్ల శిశువిద్యలో, చూచి చదవడం వంటి విషయాల్లో సమస్యలున్నాయి. లక్ష్యాల సాధనకు మరింత ఉధృతంగా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఇది నొక్కి చెప్తున్నది. కంప్యూటర్ యుగం నుంచి కృత్రిమమేధలోకి ఎగబాకుతున్న ప్రపంచంలో ఇంకా చదువుకు దూరమైన చిన్నారులు ఉండటం ఏ మాత్రం సమర్థనీయం కాదు. అత్యాధునిక ఆయుధాలతో అతి సూక్ష్మ లక్ష్యాలను సైతం ఛేదించగలుగుతున్న నేటి రోజుల్లో చిన్నారుల భవితవ్యంపై ప్రభావం చూపే విద్యా లక్ష్యాలను చేరుకోకపోవడం క్షంతవ్యం కాదు. చిన్నారులందరికీ ఎలాంటి వివక్షలు లేకుండా చదువు అందుబాటులోకి తేవడం రేపటి భవితకు భరోసా అని చెప్పక తప్పదు.


## వెల్దుర్తి ప్రభుత్వ వైద్యశాలలో ఎక్స్‌రే విభాగం ప్రారంభం

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు




**వెల్దుర్తి డిసెంబర్ 02 (అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి ప్రభుత్వ వైద్యశాలలో నూతన ఎక్స్‌రే విభాగం ప్రారంభోత్సవానికి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు స్థానిక వైద్యులు తెలిపారు. వైద్యశాల కమిటీ చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్న శ్యాంబాబు ఈ కొత్త వైద్య విభాగాన్ని ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యే రాకతో వెల్దుర్తి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు సమాచారం. ఎక్స్‌రే సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు వైద్యసేవలు మరింత సులభతరం కానున్నాయని వైద్యులు పేర్కొన్నారు.

# బనకచర్లతో మళ్లీ జలకుట్రలు



తెలంగాణది ఒడువని ముచ్చట. విలీనంతోనే విస్మరణకు గురైంది. ఉమ్మడి ఏలికల పాలనలో వివక్షకు గురైంది. కండ్లముందు పారుతున్న కృష్ణమ్మ, గోదావరితో గొంతు తడుపుకోలేని దుస్థితి. ఉద్యమ ఆకాంక్షగా నీళ్లు నిలవడమే అందుకు తార్కాణం. స్వరాష్ట్రంలో కేసీఆర్ పదేండ్ల పాలనలో తరలిపోయిన జలాలు మళ్లొచ్చాయి. నదులు బీళ్లను ముద్దాడాయి. మాగాణాలుగా మార్చే యజ్ఞక్రతువు కొనసాగింది. కానీ, నేడు కేంద్ర సర్కారు దన్నుతో మళ్లీ ఉమ్మడి జలకుట్రలకు తెరలేచింది. గోదావరిని కొల్లగొట్టే ఎత్తులకు ఏపీ సిద్ధమైంది. వరదజలాల మాటున కృష్ణాలో చేసిన పన్నాగాలతో గోదావరిలో ప్రణాళికలను రూపకల్పన చేసింది. దానిపేరే గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు. చంద్రబాబు మాటల్లో చెప్పాలంటే ఇది ఏపీకి గేమ్‌చేంజర్. కానీ, తెలంగాణకు మాత్రం చాలా డేంజర్. గోదావరి జలాల్లో ఉమ్మడి ఏపీ వాటా 1,480 టీఎంసీలు. అందులో తెలంగాణ ప్రాంతానికి ఉమ్మడి రాష్ట్ర పాలకులు కేటాయించినవే 968 టీఎంసీలు. కానీ, అన్నీ కాగితాల మీదనే. ఆ మేరకు నీటి వినియోగానికి అనుగుణంగా తెలంగాణ భూభాగంలో ఒక్క భారీ ప్రాజెక్టూ కట్టలేదు. తెలంగాణ సమాజం పోరాటాలు చేస్తే, ప్రజలను మభ్యపెట్టేందుకు నీటిలభ్యత లేని చోట ప్రాజెక్టులను కట్టారు. వాటి పరిస్థితి ఏమంటే 'చూసుక మురువ.. చెప్పుక ఏడువ' అన్నట్లుండె. మొత్తంగా తెలంగాణ ఏర్పడేనాటికి నీటివాటాలో 200 టీఎంసీలను కూడా వినియోగించుకోలేని దీనస్థితి. తెలంగాణ ఇంచు ఇంచుపై అవగాహన కలిగిన, నీటివనరులను ఔపోసన పట్టిన ఉద్యమ నాయకుడు కేసీఆరే రాష్ట్ర సారథిగా బాధ్యతలు చేపట్టడంతో పరిస్థితి మారిపోయింది. ఉమ్మడి పాలకులు చేసిన కుట్రలన్నింటినీ బద్దలు కొట్టేందుకు వజ్రాయుధాన్ని సంధించారు. అదే కాళేశ్వరం ప్రాజెక్టు. గోదావరిపై ఎస్సారెస్పీ దిగువ నుంచి రాష్ట్ర సరిహద్దు వరకు వరుసగా బరాజ్‌ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం.. వాటిని ప్రాజెక్టు కాలువలతో అనుసంధానించడం వంటి బీఆర్ఎస్ సర్కారు అమలుచేసిన బహుముఖ వ్యూహాలతో గోదావరిలో తెలంగాణ నీటి వినియోగ వాటా 500 టీఎంసీలకుపైగా పెరిగింది. అందుకు పంటల దిగుబడే నిలువెత్తు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా మారిన మరుక్షణం నుంచి, ఢిల్లీ పెద్దల దన్నుతో చంద్రబాబు గోదావరిని చెరబట్టే ప్రణాళికలను అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. తెలంగాణ జలహక్కుల కాలరాసేందుకు పూనుకున్నారు. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.80 వేల కోట్లతో గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టడం అందులో భాగమే. ప్రాజెక్టు ద్వారా తొలుత రోజుకు 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల గోదావరి వరద జలాలను పోలవరం డ్యామ్ కుడి కాలువ ద్వారా ప్రకాశం బరాజ్‌కు, అక్కడి నుంచి పల్నాడు జిల్లాలో 150 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించనున్న బొల్లాపల్లి రిజర్వాయర్‌కు, ఆపై పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ దిగువన బనకచర్ల హెడ్‌రెగ్యులేటరీకి మళ్లిస్తారు. తద్వారా పెన్నా బేసిన్‌కు తరలిస్తారు. ఇదీ క్లుప్తంగా జీబీ లింక్ ప్రాజెక్టు ప్రణాళిక.

గోదావరిలో నికర జలాలు అంటే గ్యారెంటీగా వచ్చేవి. వరద జలాలు అంటే రాష్ట్రాలకు కేటాయించిన నికర జలాలు పోగా, అదనంగా దొర్లిపోయే జలాలు. వాస్తవానికి ట్రిబ్యునల్ అవార్డులో ఎక్కడా గోదావరిలో నికర, మిగులు జలాల విభజన లేదు. అందుబాటులోని అన్ని జలాలను కలిపే నీటిలభ్యతను లెక్కగట్టి, ఆ మేరకు బేసిన్ రాష్ట్రాలకు జలాలను ట్రిబ్యునల్ పంపిణీ చేసింది. కానీ, ఏపీ మాత్రం వరద జలాలు అంటూ ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా కొత్తపాట పాడుతున్నది. ఏపీ ఇప్పటికే తన వాటా 512 టీఎంసీలు కాదు, 715 టీఎంసీలని వాదిస్తున్నది. గోదావరిలో తెలంగాణ వాటాను నిరాకరిస్తున్నది. అందుకు అనుగుణంగానే జీబీ లింక్ ప్రాజెక్టు నీటిలభ్యతను ప్రతిపాదించిందంటేనే పరిస్థితి అర్థమవుతున్నది. ఇప్పటికే గోదావరి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఏపీ కోరింది. త్వరలోనే దానిపై ఏదో ఒక నిర్ణయం వెలువడే అవకాశమున్నది. ట్రిబ్యునల్ ఏర్పాటుకు ముందే ప్రాజెక్టును చేపట్టి, ఆ తర్వాత చారిత్రక రక్షణ కింద నీటి వాటా కోరాలన్నదే ఏపీ దురుద్దేశం. కృష్ణా బేసిన్‌లో ఏపీ గతంలో ఇలా వాదనలు చేసే జలాలను దక్కించుకుంది కూడా. గోదావరిలోనూ అదే విధానాన్ని అనుసరిస్తున్నదని స్పష్టంగా తెలుస్తున్నది. అదే జరిగితే తెలంగాణ వాటాకు గండి పడే అవకాశముంది. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన 968 టీఎంసీల్లో దాదాపు 830 టీఎంసీల వినియోగానికి కేసీఆర్ సర్కారు ప్రణాళికలను రూపొందించింది. ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది. కేసీఆర్ సర్కారు రూపకల్పన చేసిన ప్రాజెక్టుల్లో ఇప్పటికే చాలా వాటికి అనుమతులు సాధించింది. సమ్మక్కసాగర్, వార్ధాతోపాటు పలు ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉంది. కానీ, అవేవీ రాకముందే జీబీ లింక్ ప్రాజెక్టును ఏపీ చేపట్టడం, కేంద్రం అనుమతులు ఇవ్వడమంటే తెలంగాణ జలహక్కులకు గొడ్డలిపెట్టు లాంటిదే. రేవంత్‌రెడ్డి భుజం మీద తుపాకీ పెట్టి తెలంగాణ నీళ్లను దోచుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఈ కుట్రను ముందే పసిగట్టిన కేసీఆర్ దాన్ని భగ్నం చేసేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావుతో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయించారు. తద్వారా మన నీళ్లను చంద్రబాబు ఏ విధంగా దోచుకుపోతున్నారో, అందుకు రేవంత్‌రెడ్డి ఎలా సహకరిస్తున్నారో తెలంగాణ సమాజానికి పూసగుచ్చినట్టు చెప్పారు. ఇప్పుడు తెలంగాణ సమాజం ముందున్న ఒకే ఒక లక్ష్యం మన నీళ్లను మనం కాపాడుకోవడమే. రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు చంద్రబాబుకు దాసోహమై మన నీళ్లను దోచుకునేందుకు సహకరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజం మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## ధనియాలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



జశీతీఖుఅనవతీ ాావవనం ఔ్రవతీ% ఎ ధనియాలను మనం వంటి ఇంటి మసాలా దినుసులుగా ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నాం. అయితే ఆయుర్వేద ప్రకారం ఈ దినుసులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ ధనియాలను ఉపయోగిస్తారు. అలాగే మసాలా వంటకాల్లోనూ వీటిని వాడుతారు. అయితే కేవలం రుచి, వాసనను అందించడమే కాదు, మనకు ఇవి ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తాయి. ధనియాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలతో తయారు చేసే నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుందని వారు చెబుతున్నారు. ధనియాల నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గిపోతాయి.

**షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌కు..**

ధనియాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను బాగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ధనియాల నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. వీటిల్లో క్వర్సెటిన్, టెర్పినైన్, టోకోఫెరాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ధనియాల నీళ్లను తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**ఏ సమయంలో తాగాలి..?**

బరువు తగ్గాలనుకునే వారు, లివర్ వ్యాధులు ఉన్నవారు, చర్మ సమస్యలకు కూడా ధనియాల నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మోకాళ్లు, కీళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ధనియాల నీళ్లను తాగితే మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. ధనియాల నీళ్లను రోజూ ఉదయం పరగడుపునే తాగవచ్చు. లేదా భోజనం చేయడానికి 45 నిమిషాల ముందు తాగాలని ఆయుర్వేదం చెబుతోంది. ధనియాలను రాత్రి పూట నీటిలో నానబెడితే మరుసటి రోజు మొత్తం ఆ నీళ్లను కొద్ది కొద్దిగా కూడా తాగుతూ ఉండవచ్చు.

**ఇలా కూడా చేయవచ్చు..**

ఇక ధనియాల నీళ్లను కేవలం ధనియాలను నానబెట్టి మాత్రమే కాదు, ధనియాలను నీటిలో వేసి మరిగించి కూడా తయారు చేయవచ్చు. ఇలా ఏ రకంగా అయినా సరే ధనియాల నీళ్లను తయారు చేసి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలు అనేక వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయని అంటున్నారు. అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ధనియాల నీళ్లను తాగకూడదు.

## రోజూ దీన్ని 2 కప్పులు తాగితే చాలు.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!



రోజూ ఉదయం నిద్ర లేచిన దగ్గరి నుంచి రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను అధికంగా తాగుతుంటారు. వాతావరణం చల్లగా ఉంటే టీ, కాఫీలు ఇంకా ఎక్కువగా తాగుతారు. అయితే టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలను తాగితే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని, దీంతోపాటు టీ, కాఫీ తాగిన ఫీలింగ్ కూడా కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే మనకు తాగేందుకు అనేక రకాల హెర్బల్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొంబుచా టీ కూడా ఒకటి. టీ, చక్కెర, బ్యాక్టీరియా, ఈస్ట్‌ను కలిపి పులియబెట్టి ఈ టీ పొడిని తయారు చేస్తారు. దీన్నే కొంబుచా టీ అంటారు. ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొంబుచా టీని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వారు అంటున్నారు.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

కొంబుచా టీ అంటే పులియబెట్టబడింది కనుక ఈ టీని సేవిస్తే ప్రోబయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. అంటే ఈ టీ మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అజీర్తి తగ్గుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్ధకం తగ్గిపోతుంది. విరేచనాలు, ఇరిటబుల్ బౌల్ సింట్రోమ్ (ఐబీఎస్) వంటి సమస్యలు ఉన్నవారు కొంబుచా టీని సేవిస్తుంటే ఉపశమనం లభిస్తుంది. కొంబుచా టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉండడం వల్ల ఈ టీని సేవిస్తుంటే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె జబ్బులు, క్యాన్సర్, వయస్సు మీద పడడం వల్ల వచ్చే జబ్బుల నుంచి రక్షణ పొందవచ్చు.

**లివర్ ఆరోగ్యానికి..**

కొంబుచా టీ లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజూ ఈ టీని తాగుతుంటే అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య తగ్గుతుంది. లివర్ సంబంధిత వ్యాధులు ఉన్నవారికి ఈ టీ ఎంతగానో మేలు చేస్తుంది. ముఖ్యంగా మద్యం కారణంగా వచ్చిన ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. కొంబుచా టీని తాగితే మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**డయాబెటిస్ ఉంటే..**

ఈ టీని తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గిపోతాయి. కొంబుచా టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. కొంబుచా టీని తాగడం వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ టీ బరువును కూడా తగ్గించగలదు. దీన్ని తాగితే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు త్వరగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ టీని డైట్‌లో కచ్చితంగా చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇలా కొంబుచా టీని రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559